


PRAJA PRASHNA
# ప్రజాప్రశ్న
RNI : TELTEL/2021/80267
తెలుగు దినపత్రిక




సంపుటి: 5 సంచిక: 101, పేజీలు - 08

మంగళవారం, సెప్టెంబర్ 16, 2025 వెల: 5

హైదరాబాద్ | ప్రజల పక్షాన ప్రశ్నించే పత్రిక | HYDERABAD

## వేగంగా విస్తరిస్తున్న కృత్రిమ మేధ



2లో..

## ఎన్నికల సంఘం ప్రధాని మోదీ చేతిలో బందీ అయింది



2లో..




# పొలిటికల్ థ్రిల్లర్‌గా జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక

## - ఎవరి స్ట్రాటజీ ఎలా.?

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలోని జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం ఉప ఎన్నికపై ప్రధాన పార్టీలు దృష్టి సారించాయి. జూబ్లీహిల్స్ నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న బీఆర్ఎస్ నేత మాగంటి గోపినాథ్ మరణంతో అక్కడ ఉపఎన్నిక అనివార్యమైన సంగతి తెలిసిందే. మాగంటి గోపినాథ్ జూన్ 8వ తేదీన మరణించగా నిబంధనల ప్రకారం అక్కడ డిసెంబర్ మొదటి వారంలోపు ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. అయితే బీహార్ అసెంబ్లీ ఎన్నికల సమయంలో జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోకవర్గ ఉప ఎన్నికకు కూడా కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్‌ను ప్రకటిస్తుందని భావిస్తున్నారు.

ఈ క్రమంలోనే ప్రధాన రాజకీయ పార్టీలు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో పోటీపై ప్రణాళికలు రచిస్తున్నాయి. ఈ క్రమంలోనే జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక పొలిటికల్ థ్రిల్లర్‌ను తలపిస్తుందా? లేదా? అనేది ఇప్పుడు తెలుసుకుందాం.

### రంగంలోకి కేటీఆర్..

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో విజయం సాధించి సిట్టింగ్ స్థానాన్ని నిలుపుకోవాలని బీఆర్ఎస్ అధిష్టానం భావిస్తుంది. అయితే బీఆర్ఎస్ అభ్యర్థి ఎవరనే ఉత్కంఠ కొనసాగుతుంది. దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ భార్య మాగంటి సునీతను బీఆర్ఎస్ బరిలో నిలుపుతుందా? లేదా మరొకరికి అవకాశం ఇస్తుందా? అనేది చూడాల్సి ఉంది. అయితే ఇప్పటికే నియోజకవర్గంలో మాగంటి గోపినాథ్ కూతుళ్లు ఇంటింటికి తిరుగుతూ ప్రజలను కలుస్తున్నారు. పార్టీ ఆదేశాలతోనే సునీత తరపున ఆమె కూతుళ్లు విస్తృతంగా ప్రచారం చేస్తున్నారనే వార్తలు వస్తున్నాయి. మరోవైపు పార్టీ అభ్యర్థి ఎవరనేది ఇప్పటివరకు బీఆర్ఎష్ ప్రకటించినప్పటికీ కేటీఆర్ మాత్రం జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. నియోజకవర్గానికి చెందిన పార్టీ నేతలతో సమావేశాలు ఏర్పాటు చేస్తూ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని దిశానిర్దేశం చేస్తున్నారు.

### కాంగ్రెస్ ఫోకస్..

మరోవైపు కాంగ్రెస్ కూడా జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై ఫోకస్ చేస్తుంది. సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌లు ఇప్పటికే పార్టీ నాయకులకు ఇందుకు సంబంధించి కీలక ఆదేశాలు జారీ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ఆదివారం రోజున నియోజకవర్గ పరిధిలోని డివిజన్ల ఇన్‌ఛార్జిలతో సమావేశం నిర్వహించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి ఎవరనే విషయం పార్టీ అధిష్టానం చూసుకుంటుందని చెప్పారు. అయితే పార్టీ గెలుపుకోసం పనిచేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. పోలింగ్ బూత్ ల వారీగా ప్రచార ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని చెప్పారు.

2లో..

## బీహార్ ఎస్ఐఆర్ రద్దుకు సుప్రీం హెచ్చరిక

### - అక్టోబర్ 7న తుది తీర్పు



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** బీహార్ లో తీవ్ర వివాదాస్పదంగా మారిన ప్రత్యేక ఓటు జాబితాల సవరణ ప్రక్రియపై విపక్షాలు నిరసనలు వ్యక్తం చేస్తూనే ఉన్నాయి. మరోవైపు దీనిపై దాఖలైన పిటిషన్లపై విచారణ జరుపుతున్న సుప్రీంకోర్టు ధర్మాసనం కూడా ఎన్నికల సంఘానికి ఎప్పటికప్పుడు అక్షింతలు వేస్తూనే ఉంది. మరోసారి సుప్రీంకోర్టు ఈసీ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేయడమే కాకుండా నేరుగా హెచ్చరికలు పంపింది. బీహార్ లో ఈసీ చేపట్టిన ప్రత్యేక ఓటరు జాబితాల సవరణ ప్రక్రియలో అక్రమాలు జరిగినట్లు తేలితే రద్దు చేసేందుకు కూడా సిద్దంగా ఉన్నట్లు జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్

2లో..

# పనితీరు బాగుంటేనే కొనసాగింపు

## - కలెక్టర్లకు సీఎం చంద్రబాబు స్ట్రాంగ్ మెసేజ్

- కాగితాలపై కాకుండా క్షేత్రస్థాయిలో వాస్తవాలు గ్రహించాలని కలెక్టర్లకు సీఎం సూచన
- సమర్ధంగా పనిచేసే అధికారులకు పూర్తి మద్దతు ఉంటుందని భరోసా
- పనితీరులో విఫలమైతే మాత్రం కఠిన నిర్ణయాలు తప్పవని స్పష్టం చేసిన సీఎం
- డబుల్ ఇంజిన్ సర్కార్‌తో డబుల్ డిజిట్ వృద్ధి సాధించడమే లక్ష్యమన్న చంద్రబాబు
- సూపర్ సిక్స్ పథకాల విజయవంతం, సంక్షేమం-అభివృద్ధిపై సమీక్ష



అమరావతి (ప్రశ్న న్యూస్) "కార్యాలయాల్లో కూర్చుని కాగితాలు చూస్తే అంతా సవ్యంగానే కనిపిస్తుంది. కానీ క్షేత్రస్థాయి వాస్తవాలు వేరుగా ఉంటాయి. అధికారులు మానవతా దృక్పథంతో ఆలోచించి, క్షేత్రస్థాయిలో పర్యటించి వాస్తవ పరిస్థితులను గ్రహించాలి," అని ముఖ్యమంత్రి

2లో..

## యూరియా వాడకం తగ్గిస్తే ప్రోత్సాహక నగదు

### రైతులకు చంద్రబాబు బంపర్ ఆఫర్



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్ రైతులకు ఏపీ సీఎం చంద్రబాబు బంపర్ ఆఫర్ ఇస్తున్నారు. యూరియా వాడకాన్ని తగ్గిస్తే ప్రోత్సాహకాలు ఇవ్వాలని నిర్ణయించుకున్నారు. యూరియా వాడకం వల్ల పంట ఉత్పత్తుల్లో రసాయనాలు పెరిగిపోయి మన పంటలకు విదేశాల్లో డిమాండ్ తగ్గిపోతోందని చంద్రబాబు కలెక్టర్ల సమావేశంలో వ్యాఖ్యానించారు. కొన్ని సందర్భాల్లో చైనా నుచి మిర్చి వెనక్కి వచ్చింది. అలాగే యూరప్

2లో..

# రాష్ట్రమంతా జిల్ జిల్ జిగేల్

## - సీఎం రేవంత్ సంచలన నిర్ణయం

- వీధి దీపాలకు సోలార్ పవర్ వినియోగించాలని సూచన
- రాష్ట్రమంతా ఎల్ఈడీ వీధి దీపాలపై పక్కాగా పర్యవేక్షణ ఉండాలి
- కొత్తగా ఎల్ ఈడీ లైట్ల ఏర్పాటు, నిర్వహణకు టెండర్లు
- అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** రాష్ట్రంలో వీధి దీపాల నిర్వహణ కోసం టెండర్లు పిలవాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. వీధి దీపాలకు సోలార్ పవర్ ను వినియోగించడానికి సాధ్యాసాధ్యాలను పరిశీలించాలి అని సూచించారు. ఐఐటీ లాంటి సంస్థలతో థర్డ్ పార్టీ ఆడిట్ చేయించాలని, రాష్ట్రం లోని అన్ని వీధి దీపాలను కమాండ్ కంట్రోల్ సెంటర్ తో అనుసంధానం చేసి, ఏఐ తో ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయడానికి ప్రణాళికలు చేయాలని ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో ఎంపీడిఓ స్థాయి అధికారి పర్యవేక్షణ చేసేలా

2లో..

## బైపోల్ బరిలో కవిత అభ్యర్థి

### - పొలిటికల్ సర్కిల్‌లో జోరుగా చర్చ



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాజకీయాల్లో జూబ్లీహిల్స్ బైపోల్ హాట్ టాపిక్‌గా మారింది. బీఆర్ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ మృతితో జూబ్లీహిల్స్‌లో ఉప ఎన్నిక అనివార్యం కాగా రేపో మాపో ఎన్నికల నోటిఫికేషన్ రిలీజ్ కానుంది. ఈ నేపథ్యంలో అధికార కాంగ్రెస్ సహా బీఆర్ఎస్, బీజేపీలు వ్యూహాలకు పదును పెడుతున్నాయి. హైదరాబాద్‌లో ప్రాతినిధ్యం లేని కాంగ్రెస్ ఎలాగైనా ఆ సీటును గెలుచుకోవాలని ప్రయత్నస్తుండగా.. సిట్టింగ్ స్థానాన్ని కాపాడుకోవాలని బీఆర్ఎస్, జీహెచ్ఎంసీ ఎన్నికల ముందు సత్తా చాటాలని బీజేపీ భావిస్తున్నాయి. అధికార కాంగ్రెస్ నుంచి నవీన్ యాదవ్, అంజన్

2లో..

## నాలాల కబ్జా వల్ల వరద సమయంలో ప్రమాదాలు

### - హైడ్రా కమిషనర్ రంగనాథ్



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) భాగ్యనగరంలో నాలాల ఆక్రమణల కారణంగా వరదలు సంభవించి ప్రమాదాలు జరుగుతున్నాయని హైడ్రా కమిషనర్ రంగనాథ్ పేర్కొన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో ఆదివారం రాత్రి అఫ్జల్ సాగర్‌లో ఇద్దరు వ్యక్తులు గల్లంతైనట్లు ఆయన వెల్లడించారు. నాలాల ఆక్రమణల వల్లే ఇటువంటి దుర్ఘటనలు చోటు చేసుకుంటున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అక్రమ నిర్మాణాల కారణంగా అఫ్జల్ సాగర్ ప్రాంతంలో కొన్ని ఇళ్లను తొలగించాలని నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. నిన్న ముగ్గురు గల్లంతవ్వగా, అందులో ఇద్దరు మరణించినట్లు ఆయన పేర్కొన్నారు. నగరంలోని సమస్యల పరిష్కారానికి హైడ్రా సంస్థ నిరంతరం

2లో..

## రేవంత్ ప్రభుత్వానికి దెబ్బ మీద దెబ్బ

### - తెలంగాణాలో ఆరోగ్యశ్రీ సేవలు బంద్




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో మరోసారి ఆరోగ్యశ్రీ సేవలు నిలిచిపోనున్నాయి. ఈ మేరకు ప్రైవేట్ నెట్‌వర్క్ హాస్పిటల్స్ అసోసియేషన్ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ రోజు మంగళవారం అర్ధరాత్రి నుంచి సేవలు నిలిపివేస్తున్నట్లు ప్రకటించారు. ప్రభుత్వం నుంచి రావాల్సిన రూ.1400 కోట్ల బకాయిల చెల్లింపు ప్రక్రియలో జాప్యంపై నిరసనగా ఈ నిర్ణయం తీసుకున్నామని చెప్పుకొచ్చారు. ప్రభుత్వం నుంచి ఎటువంటి ప్రకటన రాలేదని సమ్మె నిర్ణయం తప్పలేదని

2లో..

# బండి సంజయ్‌ను కోర్టుకు లాగిన కేటీఆర్

- హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టును ఆశ్రయించిన కేటీఆర్
- ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో ఆధారాలు లేకుండా ఆరోపణలు చేశారన్న కేటీఆర్
- లీగల్ నోటీసుకు స్పందించకపోవడంతో కోర్టులో పిటిషన్

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తో పాటు కొన్ని మీడియా సంస్థలు, సోషల్ మీడియా సంస్థలపై హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టులో పరువు నష్టం దావా వేశారు. 2025 ఆగస్టు 8న బండి సంజయ్ "తప్పుడు, అసభ్యకరమైన, నిరాధారమైన" వ్యాఖ్యలు చేశారని వాటిని ఆయా మీడియాలు విస్తృతంగా ప్రసారం చేశాయని కేటీఆర్ ఆరోపించారు. కేటీఆర్ తన న్యాయవాది ద్వారా ఈ పిటిషన్ దాఖలు చేశారు. రూ.10 కోట్ల నష్టపరిహారం, బహిరంగ క్షమాపణతో పాటు పరువు నష్టం కలిగించే కంటెంట్ తొలగించాలని పిటిషన్‌లో కోరారు. విచారణ జరిపిన కోర్టు 15వ తేదీన విచారణకు రావాలని సమన్లు జారీ చేసింది. బండి సంజయ్ వ్యాఖ్యలలో

2లో..





## పరువు నష్టం దావాను న్యాయపరంగా ఎదుర్కొంటా

### - కేటీఆర్‌లా రాజకీయాలు చేయనని పేర్కొన్న బండి సంజయ్

### - విమర్శలను రాజకీయంగా ఎదుర్కొంటాని స్పష్టీకరణ

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దాఖలు చేసిన పరువు నష్టం దావాపై కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ స్పందించారు. పరువు నష్టం దావాను తాను న్యాయపరంగా ఎదుర్కొంటానని తెలిపారు. కేటీఆర్ వలె తాను ఎప్పుడూ బెదిరింపు రాజకీయాలకు పాల్పడనని పేర్కొన్నారు. విమర్శలను రాజకీయంగానే ఎదుర్కొంటానని ఆయన స్పష్టం చేశారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో తనపై బండి సంజయ్ నిరాధార ఆరోపణలు చేశారంటూ కేటీఆర్ సిటీ సివిల్ కోర్టులో పరువు నష్టం కేసు దాఖలు చేశారు. తనకు బహిరంగంగా క్షమాపణ

2లో..

# వేగంగా విస్తరిస్తున్న కృత్రిమ మేధ

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) కృత్రిమ మేధ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ – ఏఐ) సాంకేతికత ఒక స్ప్రింటర్ వలె వేగంగా పరుగెడుతోందని, దానికి అనుగుణంగా నియంత్రణ వ్యవస్థ కూడా అంతే వేగంతో కదలాల్సి ఉంటుందని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ స్పష్టం చేశారు. నూతన ఆవిష్కరణలను ప్రోత్సహిస్తూనే నైతిక విలువలను విస్మరించకుండా బాధ్యతాయుతమైన వినియోగాన్ని నిర్ధారించాల్సిన అవసరం ఉందని ఆమె అభిప్రాయపడ్డారు. సోమవారం ఢిల్లీలో నీతి ఆయోగ్ రూపొందించిన "వికసిత భారత్ కోసం ఏఐ: ఆర్థిక వృద్ధికి అవకాశాలు" అనే నివేదికను ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కృత్రిమ మేధ నిరంతరం అభివృద్ధి చెందుతున్న సాంకేతికత అని, దాని విషయంలో ఎంతో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. "సాంకేతికతను పూర్తిగా తుడిచిపెట్టేలా నియంత్రణ ఉండకూడదు. బాధ్యతాయుతమైన వినియోగాన్ని ప్రోత్సహించేందుకే మాకు నిబంధనలు అవసరం" అని ఆమె వివరించారు.ఏఐ రంగంలో ప్రపంచ పరిణామాలకు అనుగుణంగా వెళ్లడమే కాకుండా ఈ సాంకేతికత వినియోగంలో భారత్ నాయకత్వ పాత్ర పోషించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని నిర్మలా సీతారామన్ తెలిపారు. ఈ దిశగా నాస్కామ్ వంటి భాగస్వామ్య పక్షాలతో ప్రభుత్వం నిరంతరం చర్చిస్తోందని అన్నారు. కేంద్ర బడ్జెట్‌లో ప్రకటించిన విధంగా విద్య, వ్యవసాయం, ఆరోగ్యం, పట్టణ మౌలిక సదుపాయాల వంటి రంగాల్లో ప్రత్యేక ఏఐ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు గుర్తుచేశారు. మెరుగైన నగరాలు, జీవన ప్రమాణాల కోసం ఏఐ పరిష్కారాలను అందించాలని ఆమె ఆకాంక్షించారు. అదే సమయంలో ఏఐ వల్ల ఎదురయ్యే సవాళ్ల పట్ల కూడా మంత్రి హెచ్చరించారు. ముఖ్యంగా ఉద్యోగాలపై దాని ప్రభావాన్ని జాగ్రత్తగా గమనించాలని, దేశ జనాభా ప్రయోజనానికి ఎలాంటి నష్టం కలగకుండా చూసుకోవాలని అన్నారు. వివిధ ఏఐ అప్లికేషన్లను పరీక్షించేందుకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) ఒక ప్రత్యేక శాండ్‌బాక్స్‌ను అభివృద్ధి చేస్తోందని ఆమె వెల్లడించారు. వికసిత భారత్ లక్ష్య సాధనలో ఏఐ కీలక పాత్ర పోషిస్తుందని, అయితే ఆ ప్రయాణం బాధ్యతాయుతంగా సాగాలని ఆమె పునరుద్ఘాటించారు.

## ఎన్నికల సంఘం ప్రధాని మోదీ చేతిలో

# బందీ అయింది

**అమరావతి (ప్రశ్న న్యూస్)** కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీఐ) పనితీరుపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల సంచలన ఆరోపణలు చేశారు. భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును కాపాడాల్సిన ఎన్నికల సంఘమే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతిలో బందీగా మారిందని, బీజేపీకి ఎన్నికల ఏజెంట్‌గా పనిచేస్తోందని ఆమె తీవ్రంగా విమర్శించారు. దేశంలో ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాపాడుకోవడం కోసం ప్రజలంతా పోరాడాల్సిన సమయం ఆసన్నమైందని పిలుపునిచ్చారు. ఎన్నికలను స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా నిర్వహించాల్సిన ఈసీ, పూర్తిగా బీజేపీ ప్రయోజనాల కోసం పనిచేస్తోందని షర్మిల ఆరోపించారు. కేవలం ఎన్నికల సంఘమే కాకుండా సీబీఐ, ఈడీ, ఆదాయపు పన్ను శాఖ వంటి కేంద్ర దర్యాప్తు సంస్థలన్నీ ప్రధాని మోదీ గుప్పిట్లో ఉన్నాయని, ఆయన ఆదేశాల మేరకే పనిచేస్తున్నాయని విమర్శించారు. ఈ వాస్తవాన్ని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ దేశ ప్రజల ముందు ఉంచారని, ఇది నేటి భారత ప్రజాస్వామ్య దుస్థితికి నిదర్శనమని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.తన ఆరోపణలకు బలం చేకూరుస్తూ, దేశంలో జరుగుతున్న ఓట్ల అవకతవకలకు సంబంధించి కొన్ని ఉదాహరణలను ఆమె ప్రస్తావించారు. కర్ణాటకలోని మహాదేవపుర నియోజకవర్గంలో ఏకంగా లక్ష దొంగ ఓట్లను నమోదు చేశారని, అవన్నీ నకిలీ ఫోటోలు, పేర్లు, చిరునామాలతో సృష్టించినవేనని ఆమె ఆరోపించారు. అదేవిధంగా, మహారాష్ట్ర ఎన్నికల సమయంలో పోలింగ్ చివరి గంటలో, అంటే సాయంత్రం 5 నుంచి 6 గంటల మధ్య, అనూహ్యంగా 60 లక్షలకు పైగా ఓట్లు పోల్ అయ్యాయని, ఆ ఓట్లు ఎవరు వేశారో చెప్పడానికి ఈసీ వద్ద ఎలాంటి ఆధారాలు, సీసీటీవీ ఫుటేజ్ లేదని ఆమె దుయ్యబట్టారు. ఎన్నికలకు కేవలం ఐదు నెలల ముందు కోటికి పైగా కొత్త ఓట్లు నమోదు కావడం వెనుక పెద్ద కుట్ర ఉందని షర్మిల అనుమానం వ్యక్తం చేశారు. బీజేపీకి వ్యతిరేకంగా ఉన్న ఓట్లను ఉద్దేశపూర్వకంగా తొలగిస్తూ, వారికి అనుకూలంగా దొంగ ఓట్లను చేర్చడం ద్వారా ఎన్నికల సంఘం పక్షపాతంగా వ్యవహరిస్తోందని ఆమె మండిపడ్డారు. ఈ ఓట్ల చోరీపై రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్త పోరాటానికి సిద్ధమైందని తెలిపారు. ఈ పోరాటంలో భాగంగా, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం రాష్ట్రవ్యాప్తంగా సంతకాల సేకరణ ఉద్యమాన్ని చేపడుతున్నట్లు ప్రకటించారు. సెప్టెంబర్ 15 నుంచి అక్టోబర్ 15 వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని, ప్రజలందరూ ఇందులో పాల్గొని తమ మద్దతు తెలియజేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

# పొలిటికల్ థ్రిల్లర్‌గా జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక

నియోజకవర్గంలో సమస్యలను ప్రభుత్వం పరిష్కరిస్తుందన్న భరోసా కల్పించాలని తెలిపారు. కాంగ్రెస్ నుంచి నవీన్ యాదవ్, అంజన్ కుమార్ యాదవ్, తదితరులు రేసులో ఉన్నట్టుగా వార్తలు వస్తున్నాయి.ఇదిలాఉంటే, బీజేపీ మాత్రం జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు సంబంధించి పెద్దగా దృష్టి సారించినట్టుగా కనిపించడం లేదు. అయితే బీజేపీ కూడా జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు త్వరలోనే అభ్యర్థిని ప్రకటించే అవకాశం ఉందని తెలుస్తోంది.

### ప్రధాన పార్టీలకు ప్రతిష్టాత్మకం

అయితే ఈ ఉప ఎన్నిక మూడు ప్రధాన రాజకీయ పార్టీలకు ప్రతిష్టాత్మకంగా మారనుంది. జూబ్లీహిల్స్ సిట్టింగ్ స్థానం కావడంతో ఆ స్థానాన్ని నిలుపుకోవడం బీఆర్ఎస్‌కు అత్యంత అవశ్యకమనే చెప్పాలి. ఇప్పటికే 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి, సికింద్రాబాద్ కంటోన్మెట్ ఉప ఎన్నికలో సిట్టింగ్ స్థానాన్ని చేజార్చుకోవడం, లోక్‌సభ ఎన్నికల్లో ఖాతా తెరవకపోవడం బీఆర్ఎస్‌కు ఇబ్బందికరంగా మారిన సంగతి తెలిసిందే. మరోవైపు ఇటీవల కవిత వ్యవహారం కూడా తీవ్ర దుమారం రేపింది. ఈ క్రమంలోనే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గెలిచి సిట్టింగ్ స్థానాన్ని కాపాడుకోవడం గులాబీ పార్టీకి చాలా అవవసరం.ఇక, తెలంగాణ అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కూడా తమ పాలనపై ప్రజల్లో సానుకూలత ఉందని నిరూపించుకోవడానికి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గెలిచి తీరాలను పట్టుదలతో ఉంది. తద్వారా రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికలపై పాజిటివ్ వైబ్ క్రియేట్ చేయవచ్చని భావిస్తుంది. ఎందుకంటే 2023 అసెంబ్లీ ఎన్నికల్లో గ్రేటర్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ ఖాతా తెరవలేదనే సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే గ్రేటర్‌లో పట్టు సాధించేందుకు ఆ పార్టీ ప్రయత్నాలు చేస్తుంది.ఇదిలాఉంటే, బీజేపీ కూడా తెలంగాణలో రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతుంది. 2024 లోక్‌సభ ఎన్నికల్లో 8 సీట్లు సాధించడం ఆ పార్టీకి కొత్త జోష్ తెచ్చింది. ఈ ఊపును కొనసాగించడం ఆ పార్టీ ప్రధాన లక్ష్యంగా కనిపిస్తుంది. ఇటీవలే రాష్ట్రంలో బీజేపీ బాధ్యతలు చేపట్టిన ఎన్ రామచందర్‌రావుకు కూడా ఈ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి విజయం అత్యంత కీలకం అయ్యే అవకాశం ఉంది. మరి బీజేపీ ఎలా వ్యవహరిస్తుందనేది వేచి చూడాల్సి ఉంది. ఈ పరిణామాల నేపథ్యంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక థ్రిల్లర్‌ను తలపించే అవకాశాలు కనిపిస్తున్నాయని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

# బీహార్ ఎస్ఐఆర్ రద్దుకు సుప్రీం హెచ్చరిక



జోయ్ మాల్యా బాగ్చీలతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం హెచ్చరించింది. బీహార్ ఎస్ఐఆర్ కోసం ఈసీ అనుసరించిన విధానం తప్పని తేలితే మొత్తం ప్రక్రియ రద్దు చేస్తామని ముందస్తు హెచ్చరికలు చేసింది. అలాగే అక్టోబర్ 7న ఈ కేసుపై తుది తీర్పు ఇస్తామని ప్రకటించింది. ప్రత్యేక ఓటరు జాబితాల సవరణలో రాజ్యాంగ సంస్థగా ఈసీ చట్టపరమైన నిబంధనల్ని పాటించాల్సి ఉంటుందని సుప్రీంకోర్టు ధర్మానం తెలిపింది. అందుకు విరుద్ధంగా ఏమైనా చేసినట్లు తేలితే ఎస్ఐఆర్ రద్దుకు వెనుకాడబోమని తేల్చిచెప్పింది. బీహార్ ఎస్ఐఆర్ పై తాను ఇప్పుడే ఎలాంటి అభిప్రాయానికి రావడం లేదని, అయితే అక్టోబర్ 7న తాము ఇచ్చే తీర్పు మాత్రం ఈసీ భవిష్యత్తులో దేశవ్యాప్తంగా చేపట్టే ఎస్ఐఆర్ పై ప్రభావం చూపుతుందని మాత్రం వెల్లడించింది. ఇప్పటికే బీహార్ ఎస్ఐఆర్ కారణంగా ఓటు హక్కు కోల్పోయిన 65 లక్షల మందిని తిరిగి ఆధారాలు సమర్పిస్తే ఓటరు జాబితాలో చేర్చాలని ఈసీకి సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. అంతే కాదు ఓటు హక్కు కల్పించేందుకు ఆధార్ కార్డును తగిన ఆధారంగా స్వీకరించాలని ఆదేశాలు ఇచ్చింది. అయితే ఆధార్ పౌరసత్వానికి ఆధారం మాత్రం కాదని స్పష్టం చేసింది. అయినా సుప్రీంకోర్టు ఆదేశాల ఉల్లంఘన జరుగుతోందన్న ఫిర్యాదులు వచ్చాయి. దీంతో అక్టోబర్ 7న తుది వాదనల తర్వాత తీర్పు ఇస్తామని, అందులో తేడా వస్తే మాత్రం రద్దు తప్పదని సుప్రీంకోర్టు హెచ్చరిస్తోంది.

# పనితీరు బాగుంటేనే కొనసాగింపు

నారా చంద్రబాబు నాయుడు జిల్లా కలెక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ పథకాల ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరాలంటే క్షేత్రస్థాయి అనుభవమే కీలకమని ఆయన నొక్కి చెప్పారు. సచివాలయంలోని ఐదో బ్లాకులో సోమవారం ప్రారంభమైన రెండు రోజుల కలెక్టర్ల సదస్సు తొలి రోజు సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కొత్తగా నియమితులైన కలెక్టర్లకు రాష్ట్ర ప్రజలు, మంత్రివర్గం తరఫున శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ పాలనలో ప్రధాని, ముఖ్యమంత్రి తర్వాత జిల్లా స్థాయిలో కలెక్టర్లే అత్యంత కీలకమైన వ్యక్తులని చంద్రబాబు అభివర్ణించారు. "ఒక జిల్లా రూపురేఖలను మార్చే ప్రధాన బాధ్యత కలెక్టర్లదే. ప్రభుత్వం రూపొందించిన విధానాలను క్షేత్రస్థాయిలో సక్రమంగా అమలు చేయాల్సింది మీరే. అందుకే సరైన వ్యక్తి సరైన చోట ఉండాలనే లక్ష్యంతోనే సీఎస్, డీజీపీల నుంచి క్షేత్రస్థాయి అధికారుల వరకు నియామకాలు చేపట్టాం. ఎమ్మెల్యేల ఎంపిక, మంత్రివర్గ కూర్పులో ఎలాంటి నిశిత పరిశీలన చేశామో, అదే తరహాలో సమర్థులైన వారిని కలెక్టర్లుగా నియమించాం. మీరంతా ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చేలా పనిచేయాలి," అని ఆయన ఆకాంక్షించారు.

### పనితీరే కొలమానం.. విఫలమైతే చర్యలు తప్పవు

అధికారులకు తన సంపూర్ణ మద్దతు ఎప్పుడూ ఉంటుందని భరోసా ఇస్తూనే, పనితీరు విషయంలో కఠినంగా వ్యవహరిస్తానని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. "పనితీరు చక్కగా ఉన్న అధికారులను నేను ఎప్పుడూ మార్చలేదు. గతంలో ఇక్కడ పనిచేసిన అధికారులు రిజర్వ్ బ్యాంక్ వంటి ఉన్నత సంస్థలకు వెళ్లారు. మీకు నా పూర్తి మద్దతు ఉంటుంది. కానీ, నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవడంలో విఫలమైతే మాత్రం కఠిన నిర్ణయాలు తీసుకోవడానికి వెనుకాడను. ప్రభుత్వం అందించే ప్రతి సేవలోనూ ప్రజల సంతృప్తే మనకు కొలమానం కావాలి. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో పాటు శాంతిభద్రతల పరిరక్షణకు కూడా అంతే ప్రాధాన్యత ఇవ్వాలి," అని ఆయన హెచ్చరించారు. ఈ కలెక్టర్ల సదస్సు రాష్ట్ర పాలనలో ఒక కొత్త ఒరవడిని సృష్టించాలని ఆయన ఆకాంక్షించారు.

### 'సూపర్ సిక్స్'తో సంక్షేమంలో నూతన అధ్యాయం

ఎన్డీఏ కూటమిపై ప్రజలు ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై, అధికారులపై ఉందని చంద్రబాబు గుర్తుచేశారు. "సంపద సృష్టించి, ఆదాయం పెంచి, ఆ ఫలాలను సంక్షేమం ద్వారా ప్రజలకు పంచుతామని చెప్పాం. ఆ మాటను ప్రజలు విశ్వసించే మాకు 94 శాతం స్ట్రైక్ రేట్‌తో అఖండ విజయాన్ని అందించారు. చెప్పినట్టుగానే సూపర్ సిక్స్‌ను విజయవంతంగా అమలు చేస్తున్నాం" అని తెలిపారు. దేశంలోనే అతిపెద్ద సంక్షేమ కార్యక్రమమైన పెన్షన్ల పథకం ద్వారా 64 లక్షల మందికి లబ్ధి చేకూరుస్తున్నామని, 'తల్లికి వందనం'తో ప్రతి విద్యార్థికీ ఆర్థిక చేయూత అందిస్తున్నామని వివరించారు. 'స్త్రీశక్తి' పథకం కింద ఉచిత బస్సు ప్రయాణాన్ని విమర్శించిన వారికి దాని విజయమే సమాధానం చెప్పిందన్నారు. ఈ పథకం వల్ల ఆర్టీసీలో ఆక్యుపెన్సీ 90 శాతానికి పెరిగిందని, ఇందుకు కృషి చేసిన ఆర్టీసీ సిబ్బందిని అభినందించారు. దీపం–2 ద్వారా ఏడాదికి మూడు ఉచిత సిలిండర్లు, అన్నదాత సుఖీభవ కింద తొలి విడతగా రూ.7 వేలు అందించామని, అక్టోబర్ 1న ఆటో డ్రైవర్లకు రూ.15 వేలు అందజేస్తామని ప్రకటించారు.

### డబుల్ ఇంజిన్ సర్కార్‌తో డబుల్ డిజిట్ గ్రోత్

"డబుల్ ఇంజిన్ సర్కార్‌తో డబుల్ డిజిట్ గ్రోత్ సాధించాలన్నదే మా లక్ష్యం," అని చంద్రబాబు స్పష్టం చేశారు. 2047 నాటికి 15 శాతం వృద్ధి రేటు సాధించాలనే సంకల్పంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ఈ ఏడాది రాష్ట్ర తలసరి ఆదాయాన్ని రూ.3.47 లక్షలకు, 2029 నాటికి జీఎస్‌డీపీని రూ.29 లక్షల కోట్లకు, తలసరి ఆదాయాన్ని రూ.4.67 లక్షలకు చేర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నామని వివరించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత్ ప్రపంచంలోనే అగ్రగామిగా నిలవాలని ఆకాంక్షించారు. కేంద్రం రూపొందించిన 'వికసిత్ భారత్ 2047'కు అనుగుణంగా రాష్ట్రం 'స్వర్ణాంధ్ర విజన్ 2047'ను రూపొందించిందని, ఈ విజన్ డాక్యుమెంటే అధికారులందరికీ భగవద్గీత, బైబిల్, ఖురాన్ కావాలని ఆయన పిలుపునిచ్చారు.

### పాలనాపరమైన కీలక ఆదేశాలు

గత ప్రభుత్వ హయాంలో రెవెన్యూ వ్యవస్థను చిన్నాభిన్నం చేశారని, వారసత్వ ఆస్తులను సైతం కబ్జా చేసే దుస్థితి తలెత్తిందని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. భూ వివాదాలకు ఆస్కారం లేకుండా, రిజిస్ట్రేషన్ పత్రాలను ట్యాంపర్ చేయకుండా పటిష్ఠమైన వ్యవస్థను రూపొందించాలని ఆదేశించారు. జీఎస్టీ రెండో దశ సంస్కరణల ఫలాలు ప్రజలందరికీ చేరేలా నెల రోజుల పాటు ప్రత్యేక ప్రచార కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. జాతీయ, రాష్ట్ర రహదారులపై గుంతలు లేకుండా చూడాలని, లాజిస్టిక్స్ వ్యయాన్ని తగ్గించాలని, మానవ వనరుల నైపుణ్యం పెంచాలని ఆదేశించారు. స్వచ్ఛాంధ్ర, సర్క్యులర్ ఎకానమీ, కాలుష్యరహిత పర్యావరణం, ఐటీ సేవల అభివృద్ధి వంటి అంశాలపై దృష్టి సారించాలని కోరారు. ఈ సమావేశంలో మంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీపీ సహా వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# బైపోల్ బరిలో కవిత అభ్యర్థి

కుమార్ యాదవ్ వంటి నేతలు టికెట్ కోసం పోటీ పడుతుండగా బీఆర్ఎస్ నుంచి మాంగటి గోపినాథ్ భార్య సునీత బరిలోకి దిగేందుకు సిద్ధమయ్యారు. బీజేపీ సైతం బలమైన అభ్యర్థి కోసం అన్వేషణ ప్రారంభించింది. ఇక తాజాగా మరో ఇంట్రెస్టింగ్ అంశం తెరపైకి వచ్చింది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ఫోకస్ పెట్టినట్లు తెలిసింది. బీఆర్ఎస్ పార్టీ నుంచి ఆమెను ఇటీవల సస్పెండ్ చేయగా ఆ తర్వాత ఎమ్మెల్సీ పదవికి సైతం రాజీనామా చేశారు. ఈ నేపథ్యంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు కోసం సొంత పార్టీ పెట్టేందుకు కవిత సిద్ధమైనట్లు తెలిసింది. అందులో భాగంగానే తొలి అడుగుతోనే తానేంటో బలంగా చెప్పాలని భావిస్తున్న కవిత జూబ్లీహిల్స్ బైపోల్‌లో తన అభ్యర్థిని బరిలోకి దించాలని భావిస్తున్నారట. ఇప్పటికే పలువురు నేతలతో కవిత సమావేశమై ఈ విషయంపై చర్చించినట్లు తెలిసింది. దాదాపుగా అభ్యర్థి కూడా ఖరారైనట్లు వార్తలు వినిపిస్తున్నాయి.జూబ్లీహిల్స్ మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్ రెడ్డిని జాగృతి నుంచి బరిలోకి దించాలని కవిత భావిస్తున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలో కవితతో విష్ణువర్ధన్ రెడ్డి ఇవాళ ప్రత్యేకంగా సమావేశం కావటం ప్రాధాన్యత సంతరించుకుంది. వీరి భేటీలో ఎన్నికల్లో పోటీ చేయటంతో పాటు పలు కీలక అంశాలపై చర్చ జరిగినట్లు తెలుస్తోంది. అరగంటకు పైగా కవిత, విష్ణువర్ధన్ రెడ్డి మంతనాలు సాగినట్లు సమాచారం. అయితే కవితను కలిసిన తర్వాత విష్ణువర్ధన్ రెడ్డి మీడియాతో ముచ్చటించారు. జూబ్లీహిల్స్ పెద్దమ్మ తల్లి దసరా వేడుకలకు ఆహ్వానం అందించేందుకు మాత్రమే కవితను కలిసినట్లు క్లారిటీ ఇచ్చారు. దసరా వేడుకలకు హాజరు కావాలని కవితకు ఆహ్వాన పత్రికను అందజేశానని విష్ణువర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. కానీ పొలిటకల్ సర్కిల్స్‌లో మాత్రం చర్చ వేరేలా ఉంది. జూబ్లీహిల్స్ బైపోల్ బరిలో తమ అభ్యర్థిని కవిత కచ్చితంగా నిలబెడతారని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. అలాగే, ఈ ఏడాది బతుకమ్మ సంబరాల సందర్భంగా కవిత తన కొత్త పార్టీ పేరును ప్రకటించే అవకాశాలు ఉన్నాయని జోరుగా ప్రచారం జరుగుతోంది.

నాలాల కబ్జా వల్ల వరద సమయంలో ప్రమాదాలు

# కృషి చేస్తుందని ఆయన స్పష్టం చేశారు.

**స్పందించిన కలెక్టర్** అఫ్జల్ సాగర్ డ్రైనేజీలో ఇద్దరు గల్లంతైన ఘటనకు సంబంధించి, బాధిత కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ. 5 లక్షల నష్టపరిహారాన్ని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన ప్రకటించారు. పాత ఇళ్లలో నివసించేవారు జాగ్రత్తగా ఉండాలని ఆమె సూచించారు. కొన్ని నాలాలపై నిర్మాణాలు ఉన్నాయని, వాటి వల్ల అందరికీ ప్రమాదమని ఆమె హెచ్చరించారు. అఫ్జల్ సాగర్ పరిధిలో నివసిస్తున్న అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్లు ఇప్పించేందుకు చర్యలు తీసుకుంటామని ఆమె హామీ ఇచ్చారు.

# రేవంత్ ప్రభుత్వానికి దెబ్బ మీద దెబ్బ

చెబుతున్నారు. హాస్పిటల్స్ నడిపించే పరిస్థితి లేదంటున్న ప్రవేట్ హాస్పిటల్స్ నిర్ణయంతో ప్రభుత్వం అప్రమత్తం అయింది.తెలంగాణలో ఆరోగ్యశ్రీ నెట్ వర్క్ హాస్పిటల్స్ అసోసియేషన్ కీలక ప్రకటన చేసింది. అర్ధరాత్రి నుంచి సమ్మెకు వెళ్తున్నట్లు ప్రకటించింది. తాము ఎంతో కాలంగా పెండింగ్ బకాయిల చెల్లింపు కోసం ప్రయత్నం చేస్తున్నామని వివరించింది. పెండింగ్ బిల్లుల విషయాన్ని గుర్తు చేస్తూ తెలంగాణ నెట్‌వర్క్ ఆస్పత్రుల అసోసియేషన్ ఇప్పటికే ఆరోగ్యశ్రీ ట్రస్ట్ సీఈవోకు లేఖ రాసింది. పెండింగ్ బిల్లులు క్లియర్ చేయకపోతే ఆరోగ్యశ్రీ సేవలు నిలిపివేస్తామని పేర్కొంది.గత జనవరి లోనూ ఇదే తరహా పరిస్థితులు ఏర్పడ్డాయి. ఆ సమయంలో నెట్‌వర్క్ ఆస్పత్రులతో ఆరోగ్యశ్రీ ట్రస్టు చర్చలు జరిపి సుమారు రూ.120 కోట్ల వరకు పెండింగ్ బకాయిలను చెల్లించింది. అయితే ఏడాది కాలంగా ఉన్న పెండింగ్ బకాయిల్లో కేవలం 45 రోజులకు సంబంధించినవే చెల్లించారని, మిగిలిన వాటిని కూడా ఈ నెలాఖరులోగా చెల్లించాలని నెట్‌వర్క్ ఆస్పత్రులు డిమాండ్ చేశాయి.కానీ, దీనిపై వైద్యశాఖ నుంచి స్పష్టత రాకపోవడంతో అదే రోజు నుంచి సేవలను నిలిపివేశాయి. కాగా, రాష్ట్రవ్యాప్తంగా నెట్‌వర్క్ ఆస్పత్రులకు చెల్లించాల్సిన ఆరోగ్యశ్రీ పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలని తెలంగాణ నెట్‌వర్క్ ఆస్పత్రుల అసోసియేషన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. నెట్‌వర్క్ ఆస్పత్రులు అద్దెలు చెల్లించే పరిస్థితి కూడా లేదని, వైద్య సిబ్బందికి జీతాలు చెల్లించడం లేదని, ఔషధాలు, సర్జికల్స్ సరఫరాదారులు సైతం వాటి సరఫరా నిలిపివేశారని తెలిపింది.ఈ పరిస్థితుల దృష్ట్యా పెండింగ్ బకాయులను వెంటనే చెల్లించాలని, ప్రతినెలా ఆరోగ్యశ్రీ బిల్లులను విడుదల చేయాలని కోరింది. దీంతో ఈ అర్ధరాత్రి నుంచి ఆరోగ్యశ్రీ సేవలను నిలిపివేయాలని నెట్ వర్క్ ఆస్పత్రుల తాజా నిర్ణయం పైన ప్రభుత్వ నిర్ణయం ఏంటనేది స్పష్టత రావాల్సి ఉంది.

# యూరియా వాడకం తగ్గిస్తే ప్రోత్సాహక నగదు

దేశాల్లో మన వ్యవసాయ ఉత్పత్తులక ధరలు తగ్గిస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో పూర్తి స్థాయిలో రసాయనాలు తగ్గించేలా పంటలు పండించాల్సి ఉందని ముఖ్యమంత్రి అభిప్రాయపడుతున్నారు. అందుకే యూరియా వాడకాన్ని తగ్గించేలా రైతులకు ప్రోత్సాహకాలు ఇవ్వాలనుకుంటున్నారు. ఒక్క కట్ట యూరియా వాడకం తగ్గిస్తే రైతులుకు రూ. ఎనిమిది వందలు ఇచ్చే ఆలోచనలో ఉన్నారు.

### అవసరమైనంత యూరియానే వాడకం మంచిది

యూరియా వాడకంపై రైతులకు చైతన్యం కల్పించాలని, అవసరమైనంత మాత్రమే యూరియాను వినియోగించాలని సూచించారు. అధిక యూరియా వాడకం దిగుబడిని పెంచుతుందనే భావన సరికాదని స్పష్టం చేశారు. యూరియాకు బదులుగా మైక్రో న్యూట్రియంట్స్‌ను సప్లిమెంట్స్‌గా వాడాలని, వచ్చే ఏడాది నుంచి ఈ విధానాన్ని అమలు చేయాలని చెప్పారు. పంజాబ్‌లో యూరియా అతివాడకం వల్ల సంభవించిన పరిణామాలను కేస్ స్టడీగా చూసి నేర్చుకోవాలని సూచించారు. రైతులకు సుస్థిర వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడంతోపాటు, ఆరోగ్య, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని చంద్రబాబు భావిస్తున్నారు.

### ప్రకృతి వ్యవసాయం ద్వారా మంచి ఫలితాలు

ఇప్పటికే ప్రకృతి వ్యవసాయానికి పెద్ద ఎత్తున ప్రచారం లభిస్తోంది. సేంద్రియ వ్యవసాయం చేపట్టే రైతులకు ఆర్థిక సహాయం, సాంకేతిక మద్దతు, మార్కెట్ లింకేజీలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. యూరియా వాడకాన్ని తగ్గించి, సుస్థిర పద్ధతులను అవలంబించే రైతులకు నేరుగా నగదు బదిలీ పథకం వచ్చే ఏడాది నుంచి అమలు కానుంది.

### యూరియా కొరతతో ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల రైతుల ఇక్కట్లు

ప్రస్తుతం రెండు తెలుగు రాష్ట్రాల్లో యూరియా కొరత ఎక్కువగా ఉంది . తెలంగాణలో రైతులు ఘర్షణలకు దిగుతున్నారు. ఏపీలో పరిస్థితి అంత తీవ్రంగా లేకపోయినా రైతులు అవసరానికి మించి కొనుగోలు చేస్తున్నారు. యూరియా వల్ల ఎక్కువ దిగుబడి వస్తుందని అనుకుంటున్నారు. దానికి ఎలాంటి శాస్త్రీయమైన ఆధారాలు లేనప్పటికీ రైతులు యూరియాను ఎక్కువగా వాడుతున్నారు. దీని వల్ల దిగుబడి వచ్చినా పంటలో రసాయన అవశేషాలు ఎక్కువగా ఉండటం సమస్యగా మారింది. ఎగుమతులు తగ్గిపోతున్నాయి. ఇలాంటి పరిస్థితిని నివారించడానికి యూరియా వాడకాన్ని తగ్గించే వారికి ప్రోత్సాహకాలు ఇవ్వాలని నిర్ణయించారు.

# రాష్ట్రమంతా జిల్ జిల్ జిగేల్

వ్యవస్థను ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్రమంతా ఎల్ఈడీ వీధి దీపాలపై పక్కాగా పర్యవేక్షణ ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. అన్ని గ్రామాల్లో వీధి దీపాల ఏర్పాటు, వాటి నిర్వహణ బాధ్యతలను సర్పంచులకే అప్పగించాలని చెప్పారు. గ్రామాల్లో అవసరమైనన్ని కొత్త ఎల్ ఈడీ లైట్లను అమర్చటంతో పాటు వాటిని సమర్థంగా నిర్వహించే అధికారం గ్రామ పంచాయతీల పరిధిలోనే ఉండాలని స్పష్టం చేశారు.పంచాయతీ రాజ్, మున్సిపల్, జీహెచ్ఎంసీ విభాగాలకు సంబంధించి ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సీఎం రేవంత్ రెడ్డి ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. వీధి దీపాలకు సంబంధించి గ్రామాల్లో ఇప్పటికే అందుబాటులో ఉన్న ఎల్ఈడీ లైట్లు వెలుగుతున్నాయా లేదా, కొత్తగా ఎన్ని అవసరం ఉన్నాయో పక్కాగా అంచనా వేయాలని, ప్రతి పోల్ లెక్కించేలా సర్వే చేయాలని పంచాయతీ రాజ్ శాఖ అధికారులను ఆదేశించారు. రాత్రి పూట ఎల్ ఈడీ లైట్లు పని చేయటంతో పాటు పగటిపూట దుర్వినియోగం కాకుండా పర్యవేక్షణ ఉండాలని, అన్ని గ్రామాల ఎల్ఈడీ డ్యాష్ బోర్డు మండల స్థాయిలో ఎంపీడీవో పర్యవేక్షణలో ఉండాలని చెప్పారు. జిల్లాలో అడిషనల్ కలెక్టర్ కు ఈ బాధ్యతలు అప్పగించాలన్నారు.

రాష్ట్రంలోని అన్ని గ్రామాల పరిధిలో 16.16 లక్షల ఎల్ ఈడీ లైట్లున్నాయని, వరంగల్, నల్గొండ, జనగాం, నారాయణపేట జిల్లాల్లో ఎల్ ఈడీ లైట్ల కాంట్రాక్టు ఏజెన్సీ ఆధ్వర్యంలో ఉందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. అన్ని గ్రామాల్లో సర్పంచులకే వీటిని అప్పగిస్తే లైట్ల నిర్వహణ, విద్యుత్తు దుర్వినియోగం కాకుండా అడ్డుకట్ట పడుతుందనే అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి.అలాగే రాష్ట్రంలో అన్ని ఎల్ ఈడీ లైట్లను హైదరాబాద్ లోని కమాండ్ కంట్రోల్ సెంటర్ తో అనుసంధానం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. జీహెచ్ఎంసీ పరిధిలో ఉన్న 5.50 లక్షల ఎల్ ఈడీ లైట్లు, అవుటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న కోర్ అర్బన్ సిటీని కూడా కలిపితే మొత్తం 7.50 లక్షల లైట్లు అవసరమవుతాయని మున్సిపల్ శాఖ నివేదించింది. కోర్ అర్బన్ సిటీ పరిధిలో జీహెచ్ఎంసీతో పాటు కొత్తగా చేరిన కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, గ్రామాలన్నింటిని పరిగణనలోకి తీసుకొని ఎల్ ఈడీ లైట్ల అవసరాన్ని అంచనా వేయాలని చెప్పారు.

కొత్తగా ఎల్ ఈడీ లైట్ల ఏర్పాటు, నిర్వహణకు టెండర్లు పిలవాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఎల్ ఈడీ లైట్ల తయారీలో పేరొందిన కంపెనీలను ఆహ్వానించాలని, ఏడేండ్ల పాటు నిర్వహణ బాధ్యతలు కంపెనీలకు అప్పగించాలని, నిర్వహణ పక్కగా ఉండేందుకు వీలుగా టెండర్ నిబంధనలను రూపొందించాలని చెప్పారు. ఎల్ ఈడీ లైట్లతో పాటు కంట్రోల్ బాక్సుల ఏర్పాటు, వాటి పనితీరును నిరంతరం పర్యవేక్షించడానికి ప్రత్యేకంగా వ్యవస్థ ఉండాలన్నారు. హైదరాబాద్ ఐఐటీ లాంటి సంస్థలతో థర్డ్ పార్టీ ఆడిట్ చేయించాలని సూచించారు. జీహెచ్ఎంసీ పరిధిలో వీధి దీపాలకు ప్రతి నెలా రూ. 8 కోట్ల కరెంటు బిల్లు అవుతున్నందున, సోలార్ పవర్ వినియోగించే అంశాన్ని, అందుకు అవసరమైన సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. ఈ సమావేశంలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, సీఎంఓ ముఖ్య కార్యదర్శి శేషాద్రి, సీఎంఓ కార్యదర్శి మాణిక్ రాజ్, పంచాయతీ రాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి ఎన్. శ్రీధర్, మున్సిపల్ శాఖ కార్యదర్శి శ్రీదేవి, కోర్ అర్బన్ ఏరియా మున్సిపల్ సెక్రటరీ ఇలంబర్తి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్‌తో పాటు అనేక ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# బండి సంజయ్‌ను కోర్టుకు లాగిన కేటీఆర్

తెలంగాణ స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్ (ఎస్ఐబీ) దుర్వినియోగం, ఫోన్ ట్యాపింగ్, ఆర్థిక అవకతవకలు, కేటీఆర్‌ను డ్రగ్స్ వాడకంతో ముడిపెట్టి ఆరోపణలు చేశారు. ఈ ఆరోపణలు రాజకీయ కక్షతో గౌరవాన్ని, వ్యక్తిత్వాన్ని దెబ్బతీయడానికి ఉద్దేశించినవని కేటీఆర్ భావిస్తున్నారు. ఈ ఆరోపణలు చేసిన తర్వాత 2025 ఆగస్టు 11న కేటీఆర్ లీగల్ నోటీసు పంపినప్పటికీ, బండి సంజయ్ బేషరతు క్షమాపణ చెప్పడానికి నిరాకరించారు, దీంతో కేటీఆర్ సివిల్ కోర్టును ఆశ్రయించారు.

### పిటిషన్‌లో కేటీఆర్ పేర్కొన్న ప్రధాన డిమాండ్లు

1. బండి సంజయ్ నుంచి బేషరతు, బహిరంగ క్షమాపణ.
2. పరువు నష్టం కలిగించే కంటెంట్‌ను ప్రచురించకుండా లేదా ప్రసారం చేయకుండా నిందితులను నిరోధించే కోర్టు ఉత్తర్వులు.
3. ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌లు, మీడియా పోర్టల్‌ల నుంచి పరువు నష్టం కలిగించే కథనాలు, వీడియోలు, పోస్టులను తక్షణమే తొలగించడం.
4. రూ.10 కోట్ల నష్టపరిహారం

### బండి సంజయ్ ఏమన్నారంటే.?

కేటీఆర్ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎస్ఐబీని దుర్వినియోగం చేసి, వేలాది ఫోన్‌లను ట్యాపిగ్ చేశారు. అందులో రాజకీయ నాయకులు, హైకోర్టు జడ్జి, ప్రస్తుత ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డిలతో పాటు సొంతం కుటుంబ సభ్యుల ఫోన్‌లను ట్యాప్ చేశారని ఆరోపించారు. తర్వాత మరో ప్రెస్ మీట్‌లో కేటీఆర్ డ్రగ్స్ వాడకం , ఫోన్ ట్యాపింగ్‌లో పాల్గొన్నారని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డితో రహస్య ఒప్పందం కుదుర్చుకున్నారని ఆరోపించారు. ఈ ఆరోపణలు "బాధ్యతారహితమైనవి, ఆధారాలు లేనివి, గౌరవాన్ని దెబ్బతీసే ఉద్దేశ్యంతో చేసినవి" అని కేటీఆర్ కోర్టుకు చెప్పారు. కేటీఆర్ ఇచ్చిన లీగల్ నోటీసుకు బండి సంజయ్ అక్టోబరు 29న స్పందించారు. ఆరోపణలను "తప్పుడు, దురుద్దేశపూరితం" అని తిరస్కరించారు. తాను కేటీఆర్ పేరును ప్రత్యేకంగా ప్రస్తావించలేదని, ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ అవినీతి గురించి మాత్రమే మాట్లాడానని వాదించారు. తాను భయపడేదిలేదని ప్రకటించారు.

# పరువు నష్టం దావాను న్యాయపరంగా ఎదుర్కొంటా

చెప్పడంతో పాటు రూ. 10 కోట్లు నష్టపరిహారం చెల్లించాలని పిటిషన్‌లో కేటీఆర్ పేర్కొన్నారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం బండి సంజయ్‌కి నోటీసులు జారీ చేసింది. డిసెంబర్ 15న విచారణకు హాజరుకావాలని స్పష్టం చేసింది.

# జర్నలిస్టుల భద్రత కోసం ప్రత్యేక చట్టం కోరుతూ రాజన్న సిరిసిల్లలో నిరసన

- తప్పు చేసిన వారిని మాత్రమే చట్టపరిధిలో శిక్షించాలి
- ఖమ్మం జిల్లాలో జర్నలిస్టులపై అక్రమ కేసులు వెంటనే రద్దు చేయాలి
- టియుడబ్ల్యూజె రాష్ట్ర ఉపాధ్యక్షులు : లాయక్ పాషా



సిరిసిల్ల /వేములవాడ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్రంలోని జర్నలిస్టుల భద్రత కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చట్టం తీసుకురావాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు లాయక్ పాషా డిమాండ్ చేశారు.ఖమ్మం జిల్లాలో జర్నలిస్టులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాల్సిన డిమాండ్ తో రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు సోమవారం నల్ల బ్యాడ్జీలతో జర్నలిస్టులు నిరసన చేశారు. కార్యక్రమాన్ని టీయూడబ్ల్యూజే రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నిర్వహించింది.ఈ సందర్భంగా లాయక్ పాషా మాట్లాడుతూ, తెలంగాణలో జర్నలిస్టులపై దాడులు,అక్రమ కేసులు పెరిగాయని,తప్పులు చేసిన వారిని మాత్రమే చట్టం పరిధిలో శిక్షించాలని, అనవసర ఆరోపణలతో జర్నలిస్టులను ఇబ్బందులకు గురి చేయరాదని అన్నారు.నిరసన కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సామల గట్టు, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు ఇరుకుల్ల ప్రవీణ్, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అజీమ్, వివిధ ప్రెస్ క్లబ్‌ల నాయకులు, జిల్లా ఉపాధ్యక్షులు, కార్యదర్శులు, కోశాధికారి, కార్యవర్గ సభ్యులు, యూనియన్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# హాస్పిటల్ కాంట్రాక్ట్ వ్యవస్థను రద్దు చేయాలి

- జీఓ 40 ప్రకారం రూ.15 వేలు - రూ.22 వేలు వేతనాలు అందించాలి
- లేని యెడల సెప్టెంబర్ 24 నుండి నిరవధిక సమ్మె
- ప్రభుత్వ హాస్పిటల్ కార్మికులు,ఉద్యోగుల యూనియన్ గౌరవాధ్యక్షులు : బండారి శేఖర్ డిమాండ్
- ప్రభుత్వ హాస్పిటల్స్ కార్మికుల పెండింగ్ వేతనాల కోసం యూనియన్ ధర్నా - ర్యాలీ



కరీంనగర్ (ప్రశ్న న్యూస్) ప్రభుత్వ హాస్పిటల్ వర్కర్స్, ఎంప్లాయిస్ యూనియన్ కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ప్రభుత్వ ఆసుపత్రి కార్మికుల రెండు నెలల పెండింగ్ వేతనాలు ఇవ్వాలని కోరుతూ పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమం ఆసుపత్రి గేట్ల నుండి ప్రారంభమై కలెక్టరేట్ వరకు నడిచింది. కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించి, అనంతరం కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ హాస్పిటల్స్ కార్మికుల, ఉద్యోగుల యూనియన్ గౌరవ అధ్యక్షులు బండారి శేఖర్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న సానిటేషన్,పేషంట్ కేర్, సెక్యూరిటీ గార్డ్స్, ప్లంబర్ విభాగాల్లో పని చేస్తున్న కార్మికుల రెండు నెలల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే, హాస్పిటల్‌లో కొనసాగుతున్న కాంట్రాక్టు వ్యవస్థను రద్దు చేసి, కొత్త టెండర్‌లో కూడా నేరుగా "వారిధి" ద్వారా జీతాలు చెల్లించాలంటూ



కోరారు. జీవో నం. 40 ప్రకారం, కార్మికులకు రూ.15,000 నుండి రూ.22,000 వరకు వేతనాలు ఇవ్వాలని, గత మూడు సంవత్సరాలుగా కేవలం రూ.11,000 మాత్రమే చెల్లిస్తున్నారని, కాంట్రాక్టు పనులలో రోజుకు ఒక రోజునా రాకుంటే రూ.500/- కట్ చేయడం అన్యాయం అని కూడా బండారి శేఖర్ విమర్శించారు. పిఎఫ్,ఇఎస్ఐ అమలులోనూ లోపాలున్నాయని గుర్తుచేశారు. కరీంనగర్ ప్రభుత్వ హాస్పిటల్‌లో ప్రస్తుతం దాదాపు 250 మంది కార్మికులు పనిచేస్తున్నారు. యూనియన్ ఆధ్వర్యంలో పి. అరుణ్ (అధ్యక్షుడు), పి. కళావతి (ప్రధాన కార్యదర్శి), రాజు, రేక, శంకర్, శారదా, రాకేష్ మరియు సుమారు 100 మంది సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.బండారి శేఖర్ చివరగా మాట్లాడుతూ వినతిపత్రం లో పేర్కొన్న విధంగా సమస్యలు పరిష్కరించాలని,లేని యెడల సెప్టెంబర్ 24 నుండి నిరవధిక సమ్మెలోకి వెళ్ళవలసి వస్తుందని హెచ్చరించారు.

# భీమేశ్వరాలయంలో అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఆలయ ఈఓ



వేములవాడ (ప్రశ్న న్యూస్) వేములవాడ శ్రీ పార్వతీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధికి సంబంధించి భక్తులకు భీమేశ్వరాలయంలో మరింత సౌకర్యాలు అందించాలన్న సంకల్పంతో జరుగుతున్న పనులను ఆలయ ఈఓ రమాదేవి సోమవారం క్షేత్రస్థాయిలో స్వయంగా పరిశీలించారు.ఈ సందర్భంగా భీమేశ్వరాలయం,విఐపి రోడ్డు, భీమేశ్వర సదన్,శంకర మఠం, వేద పాఠశాల వంటి పలు ప్రదేశాలను సందర్శించి, అభివృద్ధి పనుల పురోగతిని ఆరా తీశారు. వీరి వెంట ఆలయ ఇంజనీరింగ్ విభాగ సిబ్బంది,ఆలయ ఉద్యోగులు ఉన్నారు.

# జిల్లా కలెక్టరేట్లో వృద్ధుడి ఆత్మహత్యాయత్నం

- కుటుంబ ఘర్షణలే కారణం



సిరిసిల్ల (ప్రశ్న న్యూస్) కన్న కొడుకు-కోడలు పట్టించుకోవడం లేదని ఓ వృద్ధుడు ప్రజావాణిలో ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు.వివరాల్లోకి వెళ్తే...రుద్రంగి మండలానికి చెందిన అజ్మీర విఠల్ సోమవారం జిల్లా కలెక్టరేట్ లో జరిగే ప్రజావాణిలో పురుగుల మందు తాగి ఆత్మహత్య కు ప్రయత్నం చేశాడు. వెంటనే సిబ్బంది స్పందించి, అతన్ని సిరిసిల్ల ప్రధాన ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.వృద్ధుడి భార్య వీరవ్వ ఆవేదనతో మాట్లాడుతూ కొడుకు నరేష్ ఇంట్లో నుంచి వెళ్లగొట్టి బెదిరిస్తున్నాడని, పెద్దమనుషులు,పోలీసుల సమక్షంలో కూడా న్యాయం జరగడం లేదని వాపోయింది.

# వేములవాడ విద్యార్థుల అత్యుత్తమ ప్రదర్శన

- సౌత్ ఇండియా కరాటే ఛాంపియన్షిప్ 2025లో బంగారు,వెండి,కాంస్య పతకాలు కైవసం
- ఒకినావా స్పోర్ట్స్ అకాడమీ ఫౌండర్ : అబ్దుల్ మన్నాన్



వేములవాడ (ప్రశ్న న్యూస్) కరీంనగర్ పట్టణంలోని సాయి మహాలక్ష్మి గార్డెన్లో షూటో రాయ్ కరాటే ఇంటర్నేషనల్ అకాడమీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన సౌత్ ఇండియా ఓపెన్ ఛాంపియన్షిప్ - 2025లో వేములవాడ ఒకినావా స్పోర్ట్స్ అకాడమీ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు.మొత్తం 60 మంది క్రీడాకారులు పాల్గొన్న ఈ పోటీల్లో, వేములవాడ అకాడమీ విద్యార్థులు 25 బంగారు,18 వెండి,12 కాంస్య పతకాలను గెలుచుకున్నారు. స్పారింగ్ విభాగంలో ఉప్పుల పవన్ రాజ్ గ్రాండ్ చాంపియన్షిప్ కప్ సాధించి శ్రేష్ఠతను చాటారు.ఈ సందర్భంగా అకాడమీ ఫౌండర్,సీనియర్ మాస్టర్ అబ్దుల్ మన్నాన్ మాట్లాడుతూ, "మా విద్యార్థులు తమ కృషితో సౌత్ ఇండియా కరాటే పోటీలో గొప్ప ప్రతిభను ప్రదర్శించారు. ఇది నిజంగా గర్వించదగిన విషయం" అని అన్నారు. ఈ కార్యక్రమంలో అకాడమీ ఇన్స్ట్రక్టర్లు ఎం. తిరుపతి, అర్జున్ సింగ్, సిహెచ్ సూర్య జయచంద్ర పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ముట్టడి..!!

- పెన్షన్ పెంపుకై తహశీల్దార్ కి వినతిపత్రం అందజేత..



జులురుపాడు (ప్రశ్న న్యూస్) సెప్టెంబర్ 15: చేయూత ఫెన్షన్ దారుల హక్కుల పోరాట సమితి, ఎమ్మార్పీఎస్ఆ ధ్వర్యంలో తహశీల్దారు కార్యాలయ ముట్టడీ చేశారు మండల నాయకులు దెబ్బెందుల సాయికుమార్ మాదిగ అధ్యక్షతన జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా నాయకులు చెంగల గురునాథం ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు వృద్ధులకు వితంతువులకు చేయూత పెన్షన్ దారులకు 2000 నుండి 4000, వికలాంగులకు 4000 నుండి 6000 లకు ఫెన్షన్ లు పెంచుతామని మోసం చేసి ఈరోజు ప్రభుత్వం ఏర్పాటు చేసుకుని సుమారుగా 22 నెలలు కావస్తున్న ఇప్పటి వరకు పెన్షన్ పెంచకపోవడం సిగ్గు చేటు అన్నారు, పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో సుమారుగా 2 నెలల నుండి రాష్ట్రంలో ఫెన్షన్లపై పెద్ద యుద్ధం జరుగుతున్నా. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి చీమ కుట్టినట్టుకూడా లేదన్నారు, ఇప్పటికైనా ఫెన్షన్లు పెంచకపోతే వెంటనే రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో వి హెచ్పిఎస్ నాయకులు బిక్షం, బాలు, గార్లపాటి కృష్ణ, మరియు చేయూత పెన్షన్ దారులు మరియు సృజన్, వెంకట్, వికాస్, బద్రి, శివకృష్ణ, ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు,

# ఉద్యాన శాఖ ద్వారా బొప్పాయి తోటలకు రూ.12,000/- ప్రోత్సహం..!!



జూలూరుపాడు (ప్రశ్న న్యూస్) సెప్టెంబర్ 15: ఉద్యాన శాఖ ద్వారా బొప్పాయి తోటలకు ఎంఐడిహెచ్ పథకం ద్వారా 40% సబ్సిడీ ఎకరానికి రూ.12000/- అందజేయబడును. సోమవారం నాడు జిల్లా ఉద్యాన మరియు పట్టుపరిశ్రమ శాఖ అధికారి శ్రీ జంగ కిశోర్ జూలూరుపాడు మరియు సుజాతనగర్ మండలాలోని రైతులు సబ్సిడీ కొరకు ధరఖాస్తు చేసుకున్న వారి పొలాలను క్షేత్ర సందర్శన చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1.8 X 1.8 Mt దూరంలో నాటుకున్నట్లైతే ఎకరానికి 1234 మొక్కలు అవసరమవుతాయి. పంటకాలం 9 నెలలలో కోత ప్రారంభమై 1½ సంవత్సరం వరకు ఉంటుందని? దిగుబడి 30 టన్నులు ఒక ఎకరానికి. ప్రస్తుత మార్కెట్ రేటు ప్రకారం రూ.12/- కేజీ మొత్తం ఆదాయం రూ.360000/- నికర ఆదాయం రూ.260000/-కావున రైతు సోదరులు సంబందిత ఉద్యాన అధికారులకు సంబందిత దస్త్రాలు, ధరఖాస్తులు సమర్పించవలసినదిగా తెలిపారు.

# స్థానిక ఎమ్మెల్యే బోడే ప్రసాద్ పై చర్యలు తీసుకోవాలి

**విజయవాడ** డా.ఎన్టిటిపీఎస్ ద్వారా వెలువడుతున్న బూడిద కాలుష్యం, స్థానిక లారీ ఓనర్స్ పడుతున్న ఇబ్బందులు, ఫ్రీ లోడింగ్ మరియు అనాధికారంగా బూడిద డంపింగ్ యార్డులు నిర్వహిస్తున్న స్థానిక ఎమ్మెల్యే బోడే ప్రసాద్ పై చర్యలు తీసుకోవాలని మా జీ మంత్రి జోగి రమేష్ డిమాండ్ చేసారు. ఈ మేరకు అయన సోమవారం నాడు జాయింట్ కలెక్టర్ కు వినతిపత్రం అందించారు. సమస్యను వివరించారు. అయన వెంట పలువురు పార్టీ నేతలు వున్నారు.

# యూరియా కోసం బతుకమ్మ నిరసన

**కరీంనగర్** యూరియా కొరతను నిరసిస్తూ బతుకమ్మ ఆడుతూ మహిళలు నిరసనకు దిగారు. కరీంనగర్ జిల్లా గోపాల్ పూర్ గ్రామం వద్ద యూరియా కొరతను నిరసిస్తూ బతుకమ్మ ఆడుతూ నిరసన తెలిపారు. రాజీవ్ రహదారిపై రైతుల భారీ రాస్తారోకో చేసారు. అందోళనకారులకు స్థానిక బీఆర్ఎస్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మద్దతు ప్రకటించారు.

# సైడ్ డ్రైన్ నిర్మించాలని ఎంపీడీవో తాళ్లూరి రవికి వినతి..!!



జూలూరుపాడు (ప్రశ్న న్యూస్) సెప్టెంబర్ 15 : మండల పరిధిలోని గుండెపుడి గ్రామపంచాయతీ వీరభద్రాపురం గ్రామానికి చెందిన ఆదివాసీ కుటుంబాల ప్రజలు గ్రామంలో డ్రైనేజీ నిర్మించాలని కోరుతూ ఎంపీడీవో తాళ్లూరి రవికి సోమవారం వినతిపత్రం అందజేశారు. గ్రామంలో సుమారు 25 ఆదివాసీ కుటుంబాలు నివాసం ఉంటున్నాయని, రోడ్డుకు ఇరువైపులా డ్రైనేజీ లేకపోవడంతో వర్షాకాలంలో మురుగునీరు ఇళ్లల్లోకి చేరుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పంట పొలాల్లోని వరద సైతం ఇళ్ల చుట్టూ చేరి నిల్వ ఉండటంతో అనారోగ్యం పాలవుతున్నామని వివరించారు. గ్రామంలో పరిస్థితిని పరిశీలించి తక్షణమే డ్రైనేజీ నిర్మించాలని ఎంపీడీవోను గ్రామస్తులు కోరారు. ఈ కార్యక్రమంలో నరసింహారావు, నరేష్, సుజాత, వసంత, రమాదేవి, నరేందర్, సాయికుమార్ పలువురు గ్రామస్తులు ఉన్నారు.

# యాదవ చారిటబుల్ ట్రస్టు ద్వారా వాలంటీర్ల నియామకం

- ట్రస్ట్ చైర్మన్ మారం తిరుపతి యాదవ్

**పెద్దపల్లి** జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలకు నిత్యం వివిధ రకాల ఆనారోగ్యంతో వచ్చే బాధితులకు సేవలందించేందు కు పెద్దపల్లి జిల్లా అఖిలభారత యాదవ మహాసభ, యాదవ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం నలుగురు వాలంటీర్లను నియమించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ మారం తిరుపతి యాదవ్, కోశాధికారి మేకల మల్లేశం యాదవ్, మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలకు నిత్యం వచ్చే బాధితుల రద్దీ పెరగడంతో ట్రాఫిక్ నియంత్రణతో పాటు వివిధ రకాల సేవలందించేందుకు యాదవ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు, జిల్లా యాదవ మహాసభ వర్కింగ్ ప్రెసిడెంట్ సందనవేణి రాజేందర్ యాదవ్, ట్రస్ట్ కోశాధికారి మేకల మల్లేశం యాదవ్, ఓదెల మాజీ జెడ్పిటిసి గంట రాములు యాదవ్, ఎన్ఆర్ఐ కొలుముల దామోదర్ యాదవ్ సహకారంతో నలుగురు వాలంటీర్లను నియమించేందు కు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షను అనుమతి కోరగా వెంటనే స్పందించి సోమవారం జిల్లా ఆసుపత్రి సూపరింటెంట్ డాక్టర్ శ్రీధర్ చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేశా రు. ట్రస్టు ద్వారా సేవలందిం చేందుకు సహకరించిన జిల్లా కలెక్టర్, సూపరింటెంట్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ వాలంటీర్లు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 ఒంటిగంట వరకు సేవలందించ నునట్లు తెలిపారు. అలాగే త్వరలోనే రోగులకు టోకెన్ పద్ధతిలో 50 మందికి సరిపడు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సూపరింటెంట్ డాక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ హాస్పిటల్ కు వచ్చే బాధితులకు సేవలందించేం దుకు ముందుకు వచ్చిన యాదవ చారిటబుల్ ట్రస్ట్ నిర్వహకులకు కృతజ్ఞతలు తెలిపారు. గత నెలలో 210, ఈ నెలలో ఇప్పటికి 129 డెలివరీలు చేశామని తెలిపారు. త్వరలో సిటీ స్కానింగ్, ఎంఆర్ఐ స్కానింగ్, యంత్రాలను అందుబాటులోకి వస్తున్నాయని తెలిపారు. ట్రస్ట్ ద్వారా సేవలందించడంతో హాస్పిటల్ కు వచ్చే బాధితుల కు అన్ని రకాల సేవలు చేయడానికి వైద్య బృందం 24 గంటలు అందుబాటులో ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంఓ విజయ్ కుమార్, మేకల మల్లేశం యాదవ్, సందనవేణి రాజేందర్ యాదవ్, శిలారపు పర్వతాలు యాదవ్, కావేటి రాజగోపాల్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# లోక్ సభ స్పీకర్‌కు ఘన సత్కారం



**తిరుపతి** జాతీయ మహిళా సాధికార సదస్సుకు హాజరైన లోక్సభ స్పీకర్ ఓం బిర్లాను నగరానికి చెందిన కస్తూర్భాగాంధీ కేంద్ర ట్రస్ట్ చైర్మన్ పి. సి. రాయలు, తితిదే బోర్డు సభ్యుడు భానుప్రకాష్ రెడ్డి ఘనంగా సన్మా నించారు. స్పీకర్ సాయంత్రం సి. రామాపురంలోని బ్రహ్మశ్రీ గురూజీ ఆశ్రమాన్ని లోకసభ స్పీకర్ ఓం బిర్లా సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. పీఠాధిపతి బ్రహ్మర్షి గురు వానంద గురూజీ ఆశీర్వాదాలు అందుకున్నారు.

## "48"లక్షలతో రోడ్డు పనులు ప్రారంభం ఎమ్మెల్యే మాధవరం



కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) కూకట్పల్లి నియోజకవర్గం ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ పరిధిలో రోడ్లు అస్తవ్యస్తంగా మారాయని పలు సందర్భాల్లో స్థానిక కార్పొరేటర్ ముద్దం నర్సింహా యాదవ్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు దృష్టికి తీసుకెళ్లారు.ఈ నేపథ్యంలో నిన్న సోమవారం ఉదయం ఆర్ ఆర్ నగర్ మెయిన్ రోడ్ 48.5 లక్షలతో సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన కూకట్పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు.అలాగే ఆర్ ఆర్ నగర్ కాలనీ వాసులు శ్రీనివాసరావు చక్రపాణి మీనాక్షి పవర్ త్యాగరాజ్ సత్యనారాయణ మనోజ్ పటేల్ సునీత గణేష్ స్థానిక కార్పొరేటర్ ముద్దం నర్సింహా యాదవ్ ని, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు ఈఈ గోవర్ధన్ గౌడ్,ఏఈ నిఖిల్ రెడ్డి,ఏఈ ఆశ వర్క్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్, వాటర్ వర్క్స్ మేనేజర్ యాదగిరి సూపర్వైజర్ రాజేష్ జవాన్ రాజు సంపత్,డివిజన్ అధ్యక్షులు ఇర్ఫాన్ భాయ్, సీనియర్ నాయకులు కర్రె జంగయ్య తదితరులు పాల్గొన్నారు

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




కూకట్ పల్లి(ప్రశ్నన్యూస్) కూకట్ పల్లి పి ఎన్ ఎం హైస్కూల్ 1997-98 బ్యాచ్ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఆదివారం హోటల్ వైష్ణవి గ్రాండ్ లో ఘనంగా నిర్వహించినారు.27 ఏళ్ల తరువాత విద్యార్థులు అందరూ ఒకే వేదిక పై కలుసుకోవడం తో ఒకరిని ఒకరు ఆత్మీయంగా పలకరించుకుని అలనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.ముందుగా తాము చదివిన పాఠశాల కు వెళ్లి వారి చివరగా కూర్చున్న క్లాస్ రూమ్ లో బెంచీలపై కూర్చొని ఒక్కసారి గా చిన్నతనం లోకి వెళ్లి తమ మధురనుభూతులను నెమరు వేసుకున్నారు.అనంతరం కేక్ కట్ చేసి తినిపించుకున్నారు. చిన్నతనం లో చేసిన చిలిపి పనులు గుర్తు చేసుకొని భావోద్వేగానికి గురయ్యారు.ఒకరి తరవాత ఒకరు ప్రస్తుతం వారు ఉన్న పరిస్థితుల గురించి వివరించుకున్నారు. ఆట పాటలతో సాంస్కృతిక కార్యక్రమాలతో ఉల్లాసంగా గడిపారు.

## రెయిన్‌బో స్కూల్‌లో స్టూడెంట్ లెడ్ మూవ్‌మెంట్




శ్రీకాళహస్తి(ప్రశ్న న్యూస్) ప్రపంచ శాంతి దినోత్సవం పురస్కరించుకొని ప్రత్యేక కార్యక్రమం ప్రపంచ శాంతి దినోత్సవాన్ని పురస్కరించుకొని రెయిన్‌బో స్కూల్‌లో ముందస్తుగా స్టూడెంట్ లెడ్ మూవ్‌మెంట్ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు శాంతి సందేశాన్ని పంచుతూ చిన్న ర్యాలీ నిర్వహించారు.అదేవిధంగా శాంతి ప్రాముఖ్యతపై స్కిట్ ప్రదర్శన చేసి అందరిని ఆకట్టుకున్నారు.ఈ కార్యక్రమానికి స్కూల్ ప్రిన్సిపాల్ ఎస్.కె. షాహెర్ బాను మార్గదర్శకత్వం వహించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ శాంతి అనేది మానవ సమాజానికి అత్యంత అవసరం. చిన్ననాటి నుంచే పిల్లలలో శాంతి,సహనం, స్నేహభావం వంటి విలువలు పెంపొందితే, భవిష్యత్తులో సమాజం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుంది అని పేర్కొన్నారు.

## ప్రైవేట్ కళాశాల నిరవధిక బందుకు బీసీ సంక్షేమ సంఘం మద్దతు



తార్నాక(ప్రశ్న న్యూస్) దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే విద్యార్థులపట్ల రాష్ట్ర ప్రభుత్వం వివక్ష చూపడం సరికాదని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫీజు రీయంబర్స్మెంట్ విడుదల గురించి ఆర్థిక శాఖ మరియు ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ను కళాశాలల యాజమాన్యాలు కలిసినప్పుడు మా దగ్గర చిల్లిగవ్వ కూడా లేదనడం చాలా బాధాకరం ఒక డిప్యూటీ సీఎం హోదాలో అలా మాట్లాడడం సరికాదన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వము అన్ని వర్గాలను అన్యాయానికి గురిచేసిందని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎన్నుకుంటే మీరు కూడా ఇలా విద్యార్థులకు అన్యాయం చేయడం సరి కాదన్నారు.బకాయిల విడుదల కోసం ప్రైవేట్ కళాశాలలు చేస్తున్న నిరవధిక బందుకు బీసీ సంక్షేమ సంఘం పూర్తి మద్దతు తెలుపుతుందన్నారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ విద్యార్థి యువజన పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు బూర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రవి నాయక్ కు శుభాకాంక్షలు తెలిపిన బిజెపి నేతలు



నాచారం(ప్రశ్న న్యూస్) బిజెపి గిరిజన మోర్చ రాష్ట్ర అధ్యక్షులుగా నియమితులైన సందర్భంగా నాచారం డివిజన్ బీజేపీ సీనియర్ నాయకులు నేనావత్ రవినాయక్ ను మర్యాద పూర్వకంగా కలసి శాలువతో సత్కరించారు. పార్టీ సిధాంతాలకు కట్టుబడి పనిచేసిన వారిని గుర్తించి గౌరవిస్తుందని , మున్ముందు ఇంకా ఉన్నత పదవులు అధిరోహించి, పార్టీ బలోపేతానికి కృషి చేయాలనీ కోరుతూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్, చంద్రమౌళి, రాజిరెడ్డి, హన్మంత్ బిరాధర్,యోగేశ్వర్ రెడ్డి,శ్రీధర్ రెడ్డి,గంధమల్ల గోపి,వేణుగోపాల్,క్రాంతి కుమార్, మంజుల వాణి, కళావతి, లావణ్య,అరుణ తదితరులు పాల్గొన్నారు.

## పెండింగులో ఉన్న ఫీజు రియంబర్స్ మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలి - స్వామి గౌడ్



తార్నాక (ప్రశ్న న్యూస్) ఉస్మానియా ఆర్ట్స్ కాలేజీ ప్రాంగణంలో విలేకరుల సమావేశంలో బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లెపల్లి స్వామి గౌడ్ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న మొత్తం 8500 కోట్ల ఫీజు రియంబర్స్ మెంట్ బకాయిలను వెను వెంటనే దశల వారీగా విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గతంలో రాష్ట్ర ప్రభుత్వం 1200 కోట్ల రూపాయల ఫీజు రియంబర్స్ మెంట్ బకాయిల టోకెన్లను జారీ చేయడం జరిగిందని, కనీసం జారీ చేసిన ఫీజు రియంబర్స్ మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేసి పేద విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి బొల్లెపల్లి స్వామి గౌడ్ సూచించారు. కొంతమంది విద్యార్థులు ఉపాధి అవకాశాల కోసం, ఉన్నత విద్యను అభ్యసించడం కొరకు కాలేజీలలో సర్టిఫికెట్లు ఉండడం వలన విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని విద్యార్థుల సమస్యలను దృష్టిలో పెట్టుకొని పెండింగులో ఉన్న ఫీజు రియంబర్స్ మెంట్ బకాయిలను విడుదల చేసి విద్యార్థులను ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని బొల్లెపల్లి స్వామి గౌడ్ డిమాండ్ చేశారు.ఇంజనీరింగ్, డిగ్రీ, పీజీ, ఇంటర్, వృత్తి విద్య కళాశాలలు చేస్తున్న ధర్నాకు మద్దతుగా బీసీ విద్యార్థి సంఘం తరపున మద్దతూ ఉంటుందని బొల్లెపల్లి స్వామి గౌడ్ అన్నారు.ఈ కార్యక్రమంలో మహేష్, నిఖిల్, కౌశిక్, నీరజ్, చందు, రాజశేఖర్, శ్రీనివాస్, మధు, శివ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఐక్యతకు ప్రతీక హిందీ భాష

- ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ : శరత్ కుమార్
- హిందీ ఉపన్యాసాకులు : వేంకటేశ్వర్లు కు ఘన సన్మానం
- ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా "జాతీయ హిందీ భాషా దినోత్సవం"



వేములవాడ (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం జాతీయ హిందీ భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. భారత రాజ్యాంగం గుర్తించిన 22 అధికార భాషల్లో హిందీ ఒకటిగా ఉండటమే కాకుండా, దేశ సంస్కృతి,సభ్యత, అభివృద్ధికి అద్దం పట్టే భాషగా ప్రాధాన్యం సంతరించుకున్నదని ఈ సందర్భంగా వక్తలు పేర్కొన్నారు.కార్యక్రమంలో భాగంగా హిందీ ఉపన్యాసకులు సి. వేంకటేశ్వర్లు ను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ శరత్‌కుమార్ మాట్లాడుతూ హిందీ భాష మన జాతీయ ఐక్యతకు ప్రతీక అని, ప్రతి విద్యార్థి దానిని నేర్చుకోవడానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్ రవీందర్,అధ్యాపకులు అశోక్, జయభరత్ రెడ్డి,శేఖర్,గోపి, మహేందర్ రెడ్డి,అంజయ్య, స్వప్న,జ్యోతి,అరుణ,లత, మంగమ్మ,దేవయ్య, మహేందర్,దేవేందర్ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## రాజన్నాలయ ఇంజనీరింగ్ సిబ్బందికి ఈఓ రమాదేవి ఘన సన్మానం



వేములవాడ (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో "ఇంజనీర్స్ డే" సందర్భంగా ఆలయ ఇంజనీరింగ్ సిబ్బందిని ఆలయ కార్యనిర్వహణాధికారి ఎల్. రమాదేవి సోమవారం శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉద్యోగుల సంఘం ప్రతినిధులు పాల్గొని ఇంజనీరింగ్ సిబ్బందిని అభినందించారు. ఈ సందర్భంగా ఈఓ రమాదేవి మాట్లాడుతూ, "ఆలయ అభివృద్ధి, భవన నిర్మాణంలో ఇంజనీర్ల కృషి చాలా ముఖ్యం. వారు చూపించే నిబద్ధత, నైపుణ్యం ఆలయ పరిపాలనను మరింత సమర్థవంతంగా మార్చుతుంది. ఇంజనీరింగ్ విభాగం ప్రతి ప్రాజెక్ట్‌లో నాణ్యతను, భద్రతను, సమయపాలనను కాపాడటం ద్వారా ఆలయ సేవలను మెరుగుపరిచే బాధ్యత వహిస్తుందని" అన్నారు.

## వరి - పత్తి పంటల క్షేత్రస్థాయి పరిశీలన

- రైతులకు సూచనలు
- డిజిటల్ పంట నమోదు తప్పనిసరి
- వేములవాడ మండల వ్యవసాయ అధికారి : సాయి కిరణ్



వేములవాడ (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ మండల పరిసర ప్రాంతాల్లో మండల వ్యవసాయ అధికారి సాయి కిరణ్ ఆధ్వర్యంలో వరి, పత్తి పంటలను క్షేత్రస్థాయిలో పర్యటించి,పరిశీలించి రైతులకు పలు సూచనలు అందించారు.

### - వరి పంటలో సమస్యలు - పరిష్కారాలు

- కాండం తొలుచు పురుగు నివారణకు: కార్తప్ హైడ్రోక్లోరైడ్ 400 గ్రాములు లేదా లంబిడా సైహలోత్రిన్ 400 మిల్లీ లీటర్లు ఎకరానికి పిచికారీ చేయాలి
- బాక్టీరియా తెగులు నియంత్రణకు:
- స్ట్రెప్టోమైసిన్ 40 గ్రాములు ఎకరానికి పిచికారీ చేయాలి
- పాముపుడ తెగులు నివారణకు:
- హెక్సకనాజోలు 400 మి. . ఎకరానికి వాడాలి.
-పత్తి పంట సాగులో జాగ్రత్తలు
- పత్తి పొలాల్లో నీరు నిల్వ ఉంటే ముందుగా తొలగించాలి.
-దోమ పురుగు నివారణకు:
- ఆసిఫేట్ 300 గ్రాములు పిచికారీ చేయాలి.
- గులాబీ పురుగు నియంత్రణకు:
- క్లోరోపీరిఫోస్ 400 %ఎశ్రీ% వాడాలి.
- డిజిటల్ పంట నమోదు తప్పనిసరి
- డిజిటల్ పంట నమోదు ప్రారంభమైనందున రైతులు తమ తమ వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించి నమోదు చేయించుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సాయి కిరణ్, వ్యవసాయ విస్తరణ అధికారి రాజు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలి



తార్నాక(ప్రశ్న న్యూస్) విద్యారంగంలో సమూలమైన మార్పులు చేస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 22 నెలలు గడిచినా కూడా మాటలు తప్ప చేతులలో శూన్యంగా కనిపిస్తుందని పిడిఎస్యు విజృంభణ తెలంగాణ ప్రధాన కార్యదర్శి అల్లూరి విజయ్ అన్నారు. ఓయూ ఆర్ట్స్ కళాశాల వద్ద ఏర్పాటుచేసిన పత్రిక సమావేశంలో విజయ్ మాట్లాడుతూ అంగు అర్బాటలతో ఏర్పాటు చేసిన విద్యా కమిషన్ కేవలం జీతాలు తీసుకోవడానికి పరిమితమైందన్నారు. అరకొర సలహాలతో విద్యా కమిషన్ చెప్పిన రిపోర్టు సంస్కరణలు కూడా పట్టించుకోకుండా విద్యారంగానికి 7.3% నిధులు ఇచ్చి చేతులు దులుపుకున్నారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా యూనివర్సిటీలలో అసిస్టెంట్ ప్రొఫెసర్లు 2878 ఉండవలసి ఉంటే కేవలం 758 మంది ప్రొఫెసర్లతో యూనివర్సిటీలు కొనసాగుతున్నాయన్నారు. ఇటీవల కాలంలో జేఎన్టీయూ కూకట్పల్లి ర్యాంక్ 88 నుండి 94 కు పెరిగింది కేవలం యూనివర్సిటీలలో ప్రొఫెసర్స్ నియామకాలు లేకపోవడం వలన, అదేవిధంగా పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ బకాయిల వల్ల ఇటు ప్రైవేట్ యాజమాన్యాలు అటు ప్రభుత్వం మధ్యలో గ్రామీణ పేద విద్యార్థులు నలిగిపోతున్నారు అని తెలిపారు. విద్యార్థులు మానసిక వేదనకు గురవుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫీజు బకాయిలు చెల్లించక పోవడం వలన ఎంతో చరిత్ర ఉన్న నిజాం కళాశాల కోటి మహిళా కళాశాల సైతం సీట్లు మిగిలిపోతున్నాయన్నారు. రైతు కూలీ కుటుంబాల విద్యార్థులు ఫీజుల భారం మోయలేక ఉన్నత విద్యకు దూరమవుతున్నారు కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేసి పేద విద్యార్థులను ప్రైవేటు కళాశాల కబంధహస్తాలనుంచి విడిపించి ఉన్నత విద్యాభ్యాసనకు కృషి చేయాలన్నారు. అదేవిధంగా గురుకుల పాఠశాలలకు మౌలిక వసతులు కల్పించి, నాణ్యమైన భోజనం ఉన్నతమైన విద్య అందించాలన్నారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ వైద్య సిబ్బందిని ఏర్పాటు చేయాలని కోరారు. గురుకుల పాఠశాలలకు, కళాశాలలకు పక్కా భవనాలు నిర్మాణం చేయాలని లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యూ విజృంభణ హైదరాబాద్ కన్వీనర్ దుర్గం దిలీప్, కో కన్వీనర్ పవన్, ఓయు నాయకులు దేవేందర్, సందీప్, ఇరుపబద్రం, సాయి, రాజ్ కుమార్, నిజాం కాలేజ్ నాయకులు లక్ష్మణ్ రాజేష్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ నేత కర్ర శ్రీహరి కి చల్మెడ నివాళులు



వేములవాడ (ప్రశ్న న్యూస్) బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి,సీనియర్ నేత కర్ర శ్రీహరి కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. సోమవారం, కర్ర శ్రీహరి స్వగ్రామమైన శనిగరంలో బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గం ఇంచార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు,తమ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేసి నివాళులు అర్పించారు.వారి వెంట నాయకులు కల్వకుంట్ల ప్రమోద్ రావు,బుద్ధినేని నర్సింగరావు,పుల్లెల శ్రీధర్ తదితరులున్నారు.

# గత బీఆర్ఎస్ పాలనలో జీరో బకాయిలు

- కాంగ్రెస్ పాలనలో మౌంట్ ఎవరెస్టు బకాయిలు
- సర్టిఫికెట్ల కోసం విద్యార్థుల అవమానాలు
- రీయింబర్స్మెంట్ బకాయిలతో విద్యార్థులు రోడ్డున
- కాంగ్రెస్ నిర్లక్ష్యం బహిర్గతం
- తక్షణమే రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలి
- బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు : ఏనుగు మనోహర్ రెడ్డి డిమాండ్




వేములవాడ (ప్రశ్న న్యూస్) విద్యార్థుల భవిష్యత్తు దిశా నిర్దేశం చేసే ఫీజు రీయింబర్స్ మెంట్ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చూపుతోందని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ అసమర్థత వల్ల సుమారు మూడు లక్షల మంది విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. కాలేజీలకు రీయింబర్స్మెంట్ బకాయిలు చెల్లించకపోవడంతో యాజమాన్యాలు విద్యార్థులను సతాయిస్తూ, సర్టిఫికెట్లు ఇవ్వక ఇబ్బందులకు గురి చేస్తున్నాయని మండిపడ్డారు.
గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఏనాడు కూడా ఒక్క రూపాయి బకాయి లేకుండా కాలేజీలకు నిధులు సమయానికి చెల్లించామని, కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో పెద్దమొత్తంలో బకాయిలు ఉన్నాయని, ప్రజా ప్రభుత్వం మాత్రం మాటలతోనే మోసం చేస్తోందని ఆయన వ్యాఖ్యానించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని వెంటనే రీయింబర్స్మెంట్ బకాయిలను కాలేజీలకు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని ఏనుగు మనోహర్ రెడ్డి డిమాండ్ చేశారు.

# చైతన్య పాఠశాలలో హిందీ దివస్ వేడుకలు



శ్రీకాళహస్తి(ప్రశ్న న్యూస్) స్థానిక శ్రీరామ్ నగర్ కాలనీలోని శ్రీ చైతన్య పాఠశాలలో హిందీ దివస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. నృత్య ప్రదర్శన కార్యక్రమం ఆకర్షణీయంగా నిలిచింది. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులు హిందీ భాష యొక్క గొప్పతనాన్ని తెలిపేలా అనేక రకాల వ్యాకరణాంశాలను, గేయాలను, కవితలను, పద్యాలను వినిపించి అందరిని ఆనందింప చేశారు. పాఠశాల ప్రిన్సిపల్ ఎ. రూపాదేవి మాట్లాడుతూ భారతదేశానికి జాతీయ భాష అయినటువంటి హిందీ భాషను అందరూ నేర్చుకోవాలని, విద్యార్థి వయసు నుంచే ఈ మార్పు మొదలు అవ్వాలని, హిందీ భాష పట్ల విద్యార్థులు గౌరవాన్ని కలిగి ఉండాలని తెలిపారు.విద్యార్థులు హిందీ భాష పట్ల ఆసక్తిని పెంచుకోవాలని ప్రోత్సహించారు. ఉపాధ్యాయులు ప్రేరణాత్మక సందేశాన్ని అందించారు. ఈ సందర్భంగా ఎ. జి. యం సురేష్ మాట్లాడుతూ హిందీ భాష మన దేశ ఐక్యతకు ప్రత్యేకగా నిలుస్తుందని, ఇందులో విద్యార్థుల పాత్ర ఎంతో ముఖ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీన్ త్రివేణి, ఇన్చార్జులు కల్పన, శ్రీహరి, వంశీ, ఉపాధ్యాయులు షేక్ అహ్మద్ తాజ్, భువనేశ్వరి మరియు మంజు పాల్గొన్నారు.

# రైతులకు గిట్టుబాటు ధర కల్పించండి తలపా దామోదరం రెడ్డి



శ్రీకాళహస్తి(ప్రశ్న న్యూస్) రైతులు వరి పంటకు గిట్టుబాటు ధర లేక తీవ్రమైన అప్పుల ఊబిలో కూరుకుపోతూ వారి కుటుంబాలను పణంగా పెడుతున్నారు, కావున వెనువెంటనే ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధర కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ తరఫున కోరుకుంటున్నాము. తలపా దామోదరం రెడ్డి మాట్లాడుతూ రైతులే దేశానికి వెన్నెముక లాంటి వారిని కానీ నేడు రైతులు పంటలకు గిట్టుబాటు ధర లేక వ్యవసాయ వ్యయం అధికమవడం అదేవిధంగా దిగుబడి రాకపోవడంతో అనేక రకాలుగా రైతులు నష్టపోతున్నారని రైతుల నష్ట నివారణ చర్యలను ప్రభుత్వం త్వరగా చేపట్టి రైతులను ఆదుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, పట్టణ యువజన అధ్యక్షులు ఆంటోనీ, శ్రీకాళహస్తి మండలం యువజన అధ్యక్షులు నవీన్, నాగరాజు, మహేష్, సంతోష్, జోసెఫ్ చరణ్, అల్లావుద్దీన్, సారథి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రీవెన్స్ డే లో ప్రజా సమస్యలు పరిష్కరిస్తున్న ఎస్పీ అశోక్ కుమార్

-అర్జీదారులతో స్వయంగా కలసి వారి సమస్యలను తెలుసుకుంటున్నారు
-సంబంధిత అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి సాధ్యమైనంత త్వరగా పరిష్కరించడం



జగిత్యాల జిల్లా(ప్రశ్న న్యూస్)ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 12 మంది అర్జీదారులతో ఎస్పీ అశోక్ కుమార్ స్వయంగా కలసి వారి సమస్యలను తెలుసుకున్నారు. సంబంధిత అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, ఫిర్యాదుల పూర్తి వివరాలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. గ్రీవెన్స్ డే లో వచ్చే ఫిర్యాదులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించడంతో పాటు పెండింగులో లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

# పందులు స్వైర విహారం
# పట్టించుకోని మున్సిపల్ అధికారులు

-భయాందోళనలో ప్రజలు
-పిల్లలకు మెదడువాపు, ప్రజలకు డెంగ్యూ, ఇతరత్ర వ్యాధులు ప్రబలే అవకాశం
-పరిసరాలు అపరిశుభ్రం చేస్తున్నాయని ఆవేదన
-ద్విచక్ర వాహనాలకు అడ్డుగా రావడంతో ప్రమాదాలు బారిన పడి క్షతగాత్రులుగా మారుతున్న వైనం
-మున్సిపల్ అధికారులు స్పందించి పందుల బెడద నుంచి కాపాడాలని ప్రజల విన్నపం



జగిత్యాల జిల్లా (ప్రశ్న న్యూస్) జగిత్యాల విద్యానగర్ రామాలయం చుట్టు పక్కన ప్రాంతంలో పందులు స్వైర విహారం చేస్తున్నాయి. నిత్యం పందులు పంది పిల్లలతో కలిసి సందుల్లో రోడ్లపై తిరుగాడుతున్నాయి. ఉదయం నుంచి రాత్రి వరకు పందులు రోడ్లపై, జన నివాసాల చుట్టూ సంచరిస్తూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. పరిసరాలను ఆశు భ్రపరుస్తున్నాయి. వీటి చేష్టలతో స్థానికులు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. అసలే వర్షాలు పడుతున్న ఈ తరుణంలో పందుల సంచారం వల్ల పలు వ్యాధుల బారిన పడే అవకాశం ఉందని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. పందుల సంచారం కారణంగా పిల్లలకు మెదడువాపు వంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డెంగ్యూ, ఇతరాత్ర వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, వెంటనే మున్సిపల్ అధికారులు స్పందించి పందుల బెడద నుంచి కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.అలాగే పందులు విచ్చలవిడిగా రోడ్లపై తిరుగుతుండడంతో ద్విచక్ర వాహనదారులు పలుసార్లు ప్రమాదాలు బారిన పడుతున్నారు. పందులు రోడ్లపై పరుగులు తీస్తూ ద్విచక్ర వాహనాలకు అడ్డుగా రావడంతో వాహన దారులు ప్రమాదాలు బారిన పడుతూ క్షతగాత్రులుగా మారుతున్నారు. వీధుల్లో పందులు యథేచ్ఛగా తిరుగుతున్నా జగిత్యాల మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదంటూ జనం గగ్గోలు పెడుతున్నారు. ఎన్నిసార్లు మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ నిమ్మకు నీరెత్తిన్నట్లు వ్యవహరిస్తున్నారని ఆయా వీధుల ప్రజలు విమర్శలు చేస్తున్నారు. వర్షాకాలంలో ఈ పందుల విచ్చలవిడి సంచారం వల్ల ప్రజలు వ్యాధుల బారిన పడి ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉందంటూ జనం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జగిత్యాల మున్సిపల్ అధికారులు స్పందించి పందుల నివారణ చర్యలు చేపట్టాలని ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.

# ఎంజీవై రక్తదాన శిబిరంలో ఎమ్మెల్యే మాధవరం

- బ్రతికినన్నాళ్ళు పదిమంది కోసం పాటు పడ్డ మన్నె గణేష్ యాదవ్‌లి
- ఓల్డ్ బోయిన్ పల్లిలో ఆయన చిరస్మరణీయంగా ప్రజల మనస్సులో చెదరని ముద్రగా మిగిలిపోయారు,నిన్న రక్తదాన శిబిరంలో గణేష్ అభిమానులు వందల మంది పాల్గొన్నారు
మూడు దశాబ్దాల క్రితం ఓల్డ్ బోయిన్ పల్లిలో బిజెపి నేతగా గుర్తింపు,తెలంగాణ ఉద్యమంలో కీలక భూమిక పోషించిన మన్నె గణేష్ యాదవ్



కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) సికింద్రాబాద్ బోయిన్ పల్లిలో ఎంజీవై ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో ముఖ్య అతిథిగా హాజరైన కూకట్పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు,స్థానిక కార్పొరేటర్ ముద్దం నర్సింహా యాదవ్ తోపాటు పలువురు ప్రముఖులు హాజరయ్యారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ కీర్తి.శేషులు మన్నె గణేష్ యాదవ్ ఆరో జయంతి సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న మన్నె ఉదయ్ యాదవ్ ని అభినందించారు.అయితే మన్నె గణేష్ యాదవ్ గత కొన్నేళ్ల క్రితం నుంచి నాకు తెలుసు!ఆయన తెలంగాణ ఉద్యమంలో ఓల్డ్ బోయిన్ పల్లి ప్రాంతం నుంచి పలు మార్లు అరెస్టులతో పాటు డివిజన్ పరిధిలో ధర్నాలు రాస్తారోకోలు ర్యాలీలు నిర్వహించిన గొప్ప వ్యక్తి మన్నె గణేష్ యాదవ్.ఆయన బాటలో తనయుడు నలుగురు మెచ్చే ఆలోచనతో నిన్న రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తెలిపారు.మన్నె ఉదయ్ యాదవ్...తన తండ్రి కుటుంబం కన్నా ప్రజలే ముఖ్యమని నిత్యం వారి సేవలో ఉండేవారు.బోయిన్ పల్లి డివిజన్ ప్రాంతంలో నూటికి నూరుశాతం తన తండ్రిని వ్యక్తి గతంగా ప్రేమించే వారు కోకొల్లలుగా ఉన్నారన్నారు.నా పిన్న వయసులోనే తండ్రి చేసే సేవలకు మంత్రముగ్ధుల్ని అయినట్లు ఉదయ్ తెలిపారు.అలాగే నాన్న ఆలోచనలు కనుమరుగు కాకుండా తన తండ్రి ఆరో జయంతి సందర్భంగా తన వంతు బాధ్యతగా బోయిన్ పల్లి ప్రజలకు సేవ చేయాలనే దిశగా భాగ్యశ్రీ ఫంక్షన్ హాల్ లో రక్తదాన శిబిరం ఏర్పాటు చేసినట్లు మన్నె ఉదయ్ యాదవ్ పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో నిరుపేదలకు ఉచిత వైద్యం అందించేందుకు, వివిధ విభాగాలకు చెందిన వైద్యులను ఈ కార్యక్రమంలో ఏర్పాటు చేసినట్లు,అలాగే రక్త దానం చేసే వారి కోసం ప్రత్యేక స్టాల్స్ తో పాటు వారి వివరాలు కూడా సేకరించారు. నగరంలో పేరు మోసిన మిత్రా బ్లెడ్ సెంటర్ వారి సహయ సహకారంతో,పలు ప్రాంతాల్లో హాస్పిటల్స్ లో పనిచేస్తున్న వైద్యులు శిబిరంలో పాల్గొని పలు రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు.వైద్య పరిక్షలు చేసుకున్న వారికి డాక్టర్లు పలుసూచనలు సలహాలతో ఆరోగ్య పరిస్థితుల గురించి తెలిపారు.అలాగే వైద్య సేవలను అందిస్తూ ముందుకు వస్తున్న వ్యక్తులు,సంస్థలకు మన్నె ఉదయ్ యాదవ్ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. భవిష్యత్తులోకూడా పలు సామాజిక సేవలకు ఎంజీవై ఫౌండేషన్ ద్వారా సేవలు అందిస్తామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.నిన్న నిర్వహించిన రక్తదాన శిబిరంలో సేకరించిన రక్తాన్ని మిత్రా బ్లెడ్ సెంటర్ ద్వారా ముప్పై శాతం ముఖ్యంగా"తలసేమియా, క్యాన్సర్ బాధితులకు అందజేస్తున్నట్లు,మిగిలినది దాతలుగా వ్యవహరించిన వ్యక్తులకు భవిష్యత్తులో ఏమైనా ఇబ్బందులు తలెత్తుతే వారికి అందజేస్తామని వారికి ఇచ్చిన ధృవీకరణ పత్రాల సహాయంతో తిరిగి రక్తాన్ని పొందొచ్చు అని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో రాఘవేంద్ర ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ మల్లికార్జున్ సహకారంతో ఏర్పాటు చేసిన ఈ మెడికల్ క్యాంపులో డాక్టర్ పరమేశ్వర్ రెడ్డి,డాక్టర్ కళ్యాణి డాక్టర్ నాగేశ్వరరావు,డాక్టర్ విశాల్ రాజులతో పాటు ఆసుపత్రి సిబ్బంది సుమారు 700 పైగా జనరల్ హెల్త్ చెకప్ చేశారు.అదే విధంగా పంజాగుట్టకు చెందిన "మిత్ర బ్లడ్ బ్యాంక్ "వారి సహకారంతో డాక్టర్ భానుచందర్,డాక్టర్ కత్తిజా ఫాతిమా రక్తాన్ని సేకరించారు. ఈ బ్లడ్ డొనేషన్ క్యాంపులో సుమారు 140 మందికి పైగా యువత స్వచ్ఛందంగా పాల్గొని రక్తాన్ని ఇచ్చారు. అంతేకాకుండా సికింద్రాబాద్ వాసన్ ఐ కేర్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలను కూడా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నేత ఎర్రల్లో శ్రీనివాస్, టిఎన్ శ్రీనివాస్, పాటిమీది జగన్మోహన్ రావు తదితరులతో పాటు మన్నే గణేష్ యాదవ్ మిత్ర బృందం అభిమానులు బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వర్గీయ "మన్నే గణేష్ యాదవ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన డివిజన్ ప్రజలకు చేసిన సేవలను గుర్తు చేశారు. మన్నే విజయలక్ష్మి (భార్య) మన్నే శ్రీ విద్య (కోడలు) మన్నే విదుష్ (మనుమడు) ఈ కార్యక్రమంలో డివిజన్ సీనియర్ నాయకులు, బోయిన్ పల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నరేందర్ గౌడ్, కర్రె జంగయ్య,మక్కల నర్సింగరావు,ఇర్ఫాన్ బాయ్ గడ్డం నర్సింగ్ రావు హరినాథ్ బుర్రి యాదగిరి పాల్గొన్నారు.



# ధర్మ చైతన్యం పెంపొందించడమే లక్ష్యంగా ముందడుగు

"విజయవంతమైన రాష్ట్రస్థాయి ధర్మ పరిరక్షణ చర్చా వేదిక"



బడంగ్ పేట్(ప్రశ్న న్యూస్) సనాతన ధర్మ పరిరక్షణ, తెలంగాణ దేవాలయ భూముల రక్షణే ధ్యేయంగా స్థాపించబడిన రాష్ట్రీయ వానరసేన ఆధ్వర్యంలో గత ఆదివారం నాడు సూర్యాపేటలో నిర్వహించిన రాష్ట్రస్థాయి ధర్మ పరిరక్షణ చర్చా వేదిక కార్యక్రమం విజయవంతమైన సందర్భంగా రాష్ట్రీయవానర సేన సభ్యులు హర్షం వ్యక్తంచేసారు. సనాతన ధర్మ పరిరక్షణ చర్చా వేదిక కార్యక్రమంలో ప్రముఖ స్వామీజీలు, మఠాధిపతులు, హిందూ సంస్థల ప్రతినిధులు, మేధావులతో పాటు ముఖ్య అతిధులుగా పాల్గోన్న హైదరాబాద్ పార్లమెంట్ బీజేపి అభ్యర్థి కొంపెల్ల మాధవిలత, గాయత్రి పీఠం శ్రీ శ్రీ కాంతేంద్రస్వామీజీ, శివ కామాక్షి పీఠం శివానంద స్వామి, వానరసేన జాతీయ అధ్యక్షులు నామ్ రామ్ రెడ్డి ఉదయం 10 గంటలకు ఉండ్రుగొండ లక్ష్మీ నరసింహ ఆలయాన్ని సందర్శించి ఈ కార్యక్రమంలో పాల్గోన్నారు. ఈ చర్చా వేదికలో దేవాలయ భూముల పరిరక్షణ, హిందూ సంస్కృతి పరిరక్షణ కోసం స్పష్టమైన తీర్మానాలు ఆమోదించబడ్డాయని వానర సేన తెలిపారు. సమాజంలో ధర్మ చైతన్యం పెంపొందించడానికి భవిష్యత్తులో రాష్ట్రీయ వానరసేన మరిన్ని కార్యక్రమాలు నిర్వహించబోతోందని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి రాష్ట్రీయ వానరసేన సంస్థ తరుపున ధన్యవాదాలు తెలియజేసారు.

# డాండియా నైట్స్, దసరా

- ఉత్సవ అవార్డ్స్ 2025 పోస్టర్ గ్రాండ్ లాంచ్



హైదరాబాద్(ప్రశ్న న్యూస్) వీ-వెంట్జ్ ఈవెంట్స్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 30న జరగనున్న డాండియా నైట్స్ మరియు దసరా ఉత్సవ అవార్డ్స్ 2025 పోస్టర్ లాంచ్ శనివారం సాయంత్రం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో అతిథులుగా దుర్గ ప్రసాద్, ప్రసన్న కాంజర్ల, భావ్య రెడ్డి, సిందూ అరుగుల,డా. చవన్ స్వేత, పంకజ్,డా. తిరునగరి స్వామి హాజరైనారు. అతిథులు మాట్లాడుతూ ఇటువంటి ఉత్సవాలు మన సంస్కృతిని, సంప్రదాయాలను కొత్త తరానికి పరిచయం చేస్తాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా దుర్గ ప్రసాద్ మాట్లాడుతూ డాండియా నైట్స్ 2025 హైదరాబాద్‌లో సాంస్కృతిక వైభవాన్ని చాటే అద్భుతమైన ఉత్సవంగా నిలుస్తుంది. దసరా ఉత్సవ అవార్డ్స్ ద్వారా సమాజానికి సేవలందిస్తున్న వ్యక్తులు, సంస్థలకు గౌరవం ఇవ్వబడుతుంది" అని తెలిపారు.

# సికింద్రాబాద్ సర్కిల్ లో విచ్చలవిడిగా అక్రమ నిర్మాణాలు

- టౌన్ ప్లానింగ్ అధికారుల కనుసైగల్లో అక్రమ నిర్మాణాలకు ప్రోత్సాహం
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి టౌన్ ప్లానింగ్ అధికారులపై చర్యలు తీసుకోరా..?
- జోనల్ కమిషనర్, ఉప కమిషనర్ టౌన్ ప్లానింగ్ అధికారులకు వత్తాసు పలుకుతారా
- కాసులు కనబడితే అక్రమ నిర్మాణాలు కనపడవా
- ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులు





సీతాఫలమండి ( ప్రశ్న న్యూస్)
గ్రేటర్ హైదరాబాదులో అక్రమ నిర్మాణాలు జరుగుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులు చూసి చూడనట్టు ఉంటున్నారు. కాసులు కనబడితే టౌన్ ప్లానింగ్ అధికారులకు అక్రమ నిర్మాణాలు కనపడవా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. సీతాఫలమండి డివిజన్ పరిధిలో నాగూరి పార్క్ పక్కన పక్కింటి నెంబర్ 11%-4-%322/20/5 భారీ అక్రమ నిర్మాణానికి ఓ ప్రజాప్రతినిధి కనుసైగల్లో జరుగుతుందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వాదానికి భారీగా గండి కొడుతూ టౌన్ ప్లానింగ్ అధికారుల చేబులు నింపుకుంటూ విచ్చలవిడిగా నిర్మాణం చేపడుతున్న అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోకపోవడం వెనకాల అంతర్యం ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని స్థానిక ప్రజలు టౌన్ ప్లానింగ్ అధికారులకు జోనల్ కమిషనర్ కు, ఉప కమిషనర్ కు లిఖితపూర్వకంగా ఫిర్యాదులు చేసిన ఆర్టిఐ ద్వారా అక్రమ నిర్మాణాలపై సమాధానం అడిగిన సమాధానం ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని గ్రేటర్ హైదరాబాదులో అక్రమ నిర్మాణాలకు చైన్ మెన్ ల నుండి జోనల్ కమిషనర్ల వరకు ముడుపులు అందుతున్నాయని ఆ కారణం చేతనే గ్రేటర్ హైదరాబాదులో నిర్మాణాలు చేపడుతున్న అక్రమ నిర్మాణాలపై టౌన్ ప్లానింగ్ అధికారులు చర్యలు తీసుకోవడం లేదని హైకోర్టు ఎన్ని మార్లు అక్రమ నిర్మాణాలపై చర్యలు చేపట్టమని చెప్తున్నా మున్సిపల్ అధికారులు పట్టించుకోకుండా హైకోర్టు ఆదేశాలను బేఖాతర్ చేస్తూ అక్రమ నిర్మాణాలకు వత్తాసు పలుకుతున్నారని ప్రజలు మండిపడుతున్నారు.

## టౌన్ ప్లానింగ్ ఏసీపీల లంచాల దాహం..

ఇటీవల కాలంలో టౌన్ ప్లానింగ్ అధికారుల భారీ అవినీతిపై ఏసీబీ అధికారులు కూడా దృష్టి సారిస్తున్నారు. ఒక్కొక్క ఏసిపి లక్షలలో లంచాలు తీసుకుంటూ ఏసీబీ అధికారులకు చిక్కుతున్నారు అంటే చిక్కకుండా అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్న ఏసీపీలో ఎన్ని కోట్లలో అక్రమ సంపాదన చేస్తున్నారు అనే దానిపై ప్రభుత్వం దృష్టి పెట్టినట్లు విశ్వసనీయ సమాచారం.ఏసీబీ అధికారులు టౌన్ ప్లానింగ్ అధికారుల పై చర్యలు చేపడుతున్న టౌన్ ప్లానింగ్ అధికారుల తీరులో మాత్రం మార్పు రావడంలేదని టౌన్ ప్లానింగ్ అధికారుల పై మున్సిపల్ కమిషనర్ శాఖా పరమైన విచారణ చేపడితే అన్ని విషయాలు బయట పడతాయని జిహెచ్ఎంసిలో విజిలెన్స్ అధికారులు కూడా లంచాలు తీసుకొని అవినీతి అధికారులను ప్రోత్సహిస్తున్నారు అన్న ఆరోపణలు ఉన్నాయి. ప్రభుత్వమిచ్చే జీతాలు సరిపోక అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తూ తమ జేబుల్లో నింపుకుంటూ జలసాలు చేస్తున్న టౌన్ ప్లాన్ సిబ్బందిపై ఏసీబీ అధికారులు చర్యలు చేపడితే టౌన్ ప్లానింగ్ అధికారుల ఆస్తుల చిట్టాలు బయటపడతాయని టౌన్ ప్లానింగ్ అధికారులపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## కేసిఆర్ ప్రభుత్వంలో భారీగా పెరిగిన అవినీతి..

బీఆర్ఎస్ ప్రభుత్వంలో అవినీతి అక్రమాలను భారీగా ప్రోత్సహించిన మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ అన్న ఆరోపణలు ఉన్నాయి. కేటీఆర్ మంత్రిగా ఉన్నప్పుడే మున్సిపల్ వ్యవస్థ పూర్తిగా బ్రస్టు పట్టిపోయిందని అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోకుండా కేటీఆర్ వదిలేశారు ఏసీబీ అధికారులను కూడా డమ్మీగా చేసిన ఘనత కేసిఆర్ ప్రభుత్వందే అన్న ఆరోపణలు ఉన్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి టౌన్ ప్లానింగ్ అధికారులతో పదేపదే సమావేశం ఏర్పాటు చేసి అక్రమ నిర్మాణాలపై చర్యలు చేపట్టాలని అధికారులకు తెలిపిన అధికారులు మాత్రం అక్రమ నిర్మాణాలపై చర్యలు చేపట్టకపోవడం చూస్తుంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలకు మున్సిపల్ శాఖ ప్రధాన కార్యదర్శి కమిషనర్లు జోనల్ కమిషనర్లు లెక్కచేయడం లేదని ఎలాంటి విలువ ఇవ్వడం లేదని ఇట్టే అర్థమవుతుంది. ఇప్పటికైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రేటర్ హైదరాబాదులో అక్రమ నిర్మాణాల పై కఠిన చర్యలు తీసుకుంటే గ్రేటర్ హైదరాబాద్ పరిస్థితి బాగుపడుతుందని లేకుంటే భవిష్యత్తులో డ్రైనేజ్ తాగునీరు బోర్ నీరు సమస్యలు జఠిలమై హైదరాబాద్ అంటేనే భయపడే పరిస్థితులు నెలకొంటాయని ఇప్పటికే పొల్యూషన్ తో హైదరాబాద్ ప్రజల ఆరోగ్యం పూర్తిగా దెబ్బతింటుంది.
అక్రమ నిర్మాణదారులకు టౌన్ ప్లానింగ్ అధికారులు సూచనలు సలహాలు చేస్తూ కోర్టు ద్వారా అక్రమ నిర్మాణాలపై స్టే ఆర్డర్ తెచ్చుకుంటున్నారని, అక్రమ నిర్మాణాల బిల్డింగ్లను సీజ్ చేసిన కొన్ని రోజుల తర్వాత అధికారులకు లంచాలు ఇచ్చి యధావిధిగా అక్రమ నిర్మాణాలు నిర్మిస్తున్నారని ప్రజలు ఫిర్యాదులు చేసిన అధికారులు పట్టించుకోవడంలేదని కోర్టు అనుమతుల విరుద్ధంగా నిర్మాణాలు చేపడుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులు కన్నెత్తి కూడా చూడడం లేదని మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు అక్రమ నిర్మాణదారులతో చేతులు కలిపి జిహెచ్ఎంసికి అన్యాయం చేస్తున్నారు. అలాంటి అధికారులపై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. జోనల్ కమిషనర్ రవి కిరణ్ వెంటనే సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలో భారీగా జరుగుతున్న అక్రమ నిర్మాణాలను వెంటనే సీజ్ చేయించాలని స్థానికులు కోరుతున్నారు.

# లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్న సింగరేణి సీ అండ్ ఎండీ, ఎమ్మెల్యే



**జయశంకర్ భూపాలపల్లి** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని రేగొండ మండలం కొడవటంచ గ్రామంలోని భక్తులు కోరిన కోరికలను తీర్చే కొంగుబంగారంగా విరాజిల్లుతున్న కొడవటంచ శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారిని సోమవారం సింగరేణి సి అండ్ ఎండి బలరాం మరియు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు దర్శించుకున్నారు. ముందుగా ఆలయ అర్చకులు అతిథులకు వేదమంత్రోచ్చరణల మధ్య స్వాగతం పలికారు. బాలాలయంలో ఉన్న లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రధానార్చకుడు స్వామివారి తీర్థ ప్రసాదాలను అతిథులకు అందజేశారు. అనంతరం ఆలయంలో జరుగుతున్న గర్భగుడి పునరుద్ధరణ పనులు, ఇతర అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా సింగరేణి సి అండ్ బలరాం మీడియాతో మాట్లాడుతూ.. మొదటిసారి కొడవటంచ గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామివారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని, అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. భూపాలపల్లి వచ్చిన సింగరేణి సీ అండ్ ఎండీ ని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆలయానికి రావాలని ఆహ్వానించడంతో స్వామి వారి దర్శనానికి వచ్చినట్లు తెలిపారు. ఆలయ అభివృద్ధి పనులకు సింగరేణి సీ ఎస్ ఆర్ నిధులు కావాలని ఎమ్మెల్యే కోరారని, అట్టి నిధులు త్వరలోనే ఇస్తామని ఈ సందర్భంగా సీ అండ్ ఎండీ తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో ఆలయాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించినట్లు, అందులో భాగంగా కొడవటంచ లక్ష్మీనరసింహస్వామి ఆలయం పునరుద్ధరణ అభివృద్ధి పనులకు రూ.12 కోట్లతో వివిధ పనులు జరుగుతున్నట్లు తెలిపారు. వాటి అన్ని పనులు కూడా రెండు మూడు నెలల్లో పూర్తి అయితే ఆలయ పునః ప్రారంభ మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీఎం రేవంత్ రెడ్డి తీసుకువస్తామని తెలిపారు. ఆలయ అభివృద్ధి పనులకు సింగరేణి సీఎస్ఆర్ నిధులు అడగ్గానే ఇస్తున్నట్లు తెలిపిన సింగరేణి సంస్థ సీ అండ్ ఎండీ బలరాం కు ఎమ్మెల్యే ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట ఆలయ చైర్మన్, పలువురు ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు ఉన్నారు.

# తల్లిదండ్రులు లేని పిల్లల అండగా మిషన్ వాత్సల్య పథకం

- కూటమి సర్కార్....ప్రతి నెల రూ.4,000 జమ..

**అమరావతి** ఏపీ సర్కార్ మరో తీపికబురు చెప్పింది. తల్లిదండ్రులు లేని పిల్లల అండగా నిలవాలని నిర్ణయించింది. అనాథ పిల్లల కోసం మిషన్ వాత్సల్య పథకం తీసుకువచ్చింది. పిల్లల చదువుకు, వారి పోషణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు డబ్బు సహాయం చేస్తున్నాయి.రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన అనాథ పిల్లలు ఈ పథకం కోసం దరఖాస్తు చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. ఐసీడీఎస్ ప్రాజెక్టుల వారీగా దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ జరుగుతుందని తెలిపింది.అర్హులైన పిల్లలు సంబంధిత ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో సంప్రదించాలని అధికారులు సూచించారు. అలాగే అంగన్‌వాడీ కార్యకర్త, పర్యవేక్షకురాలు, సీడీపీవో కార్యాలయాల్లో సంప్రదించి.. అవసరమైన పత్రాలు అందించాలని అధికారులు సూచించారు. ఈ మేరకు దరఖాస్తు చేసేందుకు పిల్లల జనన, ఆదాయ, కుల ధ్రువీకరణపత్రాలు అందజేయాల్సి ఉంటుంది. అలాగే తల్లిదండ్రులు లేదా సంరక్షకుల ఆధార్, రేషన్‌కార్డు కాపీలు, బ్యాంక్ పాస్ బుక్, మిగిలిన పత్రాలు అందజేయాల్సి ఉంటుంది. అయితే ఈ డాక్యుమెంట్‌లపై కచ్చితంగా గెజిటెడ్ అధికారి సంతకం ఉండాలి. అర్హుల ఎంపికలో ప్రభుత్వ స్కూల్స్, కాలేజీల్లో చదువుతున్న వారికి తొలి ప్రాధాన్యత ఇస్తారు. మిషన్ వాత్సల్య కింద ఎంపికైన వారికి నెలకు రూ. 4 వేల చొప్పున ఆర్థిక సాయం అందించనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ఒక ప్రకటనలో తెలిపింది. ఆ తర్వాత నిబంధనల ప్రకారం ఫైనల్ జాబితా ప్రకటించనున్నారు.ఈ మిషన్ వాత్సల్య పథకానికి సంబంధించి అర్హుల జాబితాను రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ముఖ్యంగా తల్లిదండ్రులను కోల్పోయినవారు మాత్రమే అర్హులు. 2025 మార్చి 31 నాటికి 18 ఏళ్లలోపు వయసు ఉండాలి. వీరితో పాటుగా దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న పిల్లలు కూడా అర్హులు. అలాగే బాలల న్యాయ చట్టం- 2015 ప్రకారం నిరాదరణకు గురైన పిల్లలు కూడా అర్హులే. కుటుంబ వార్షిక ఆదాయం విషయానికి వస్తే.. గ్రామీణ ప్రాంతాల్లో రూ. 72వేలు ఉండాలి. అదే పట్టణాల్లో అయితే రూ. 96వేలు మించకూడదు. ఈ పథకం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అందజేస్తున్నాయి. కేంద్ర వాటా 60 శాతం, రాష్ట్రం 40శాతం డబ్బును అందజేయనుంది.

# స్టేషన్ ఘన్‌పూర్‌లో హైటెన్షన్..

### కాంగ్రెస్ వర్సెస్ బిఆర్ఎస్‌గా మారిన మాజీ ఎంఎల్ఎ రాజయ్య పాదయాత్ర

- రాఘవపురం దగ్గర బిఆర్ఎస్ కార్యకర్తలు ఎంఎల్ఎ కడియం శ్రీహరి దిష్టిబొమ్మ దగ్ధం
- కడియం శ్రీహరికి దమ్ముంటే రాజీనామా చేయాలని తాటికొండ రాజయ్య డిమాండ్



**జనగాం** జనగామ జిల్లా స్టేషన్ ఘన్‌పూర్‌లో హైటెన్షన్ వాతావరణం నెలకొంది. మాజీ ఎంఎల్ఎ రాజయ్య పాదయాత్ర కాంగ్రెస్ వర్సెస్ బిఆర్ఎస్‌గా మారింది. రాజయ్య హనుమకొండ నుంచి పాదయాత్రకు బయల్దేరారు. రాజయ్య వెంట దాస్యం వినయ్, నన్నపునేని నరేందర్ ఉన్నారు. రాఘవపురం దగ్గర ఎంఎల్ఎ కడియం శ్రీహరి దిష్టిబొమ్మను బిఆర్ఎస్ కార్యకర్తలు దగ్ధం చేస్తుండగా పోలీసులు వారిని అడ్డుకోవడంతో తోపులాట జరిగింది.ఈ సందర్భంగా రాజయ్య మీడియాతో మాట్లాడారు. కడియం శ్రీహరికి దమ్ముంటే రాజీనామా చేయాలని బిఆర్ఎస్ నేత, మాజీ మంత్రి తాటికొండ రాజయ్య డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ జెండాతో కడియం శ్రీహరి గెలిచారని, ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసే వరకు వదిలేది లేదని హెచ్చరించారు. కాంగ్రెస్‌లో చేరానని కడియం ప్రకటిస్తే వదిలేస్తామని, తాను పాదయాత్ర చేస్తే కడియం శ్రీహరికి భయం ఎందుకు అని రాజయ్య ప్రశ్నించారు.కడియం శ్రీహరికి ఉప ఎన్నికల భయం పట్టుకుందని బిఆర్ఎస్ నేత నన్నపునేని నరేందర్ చురకలంటించారు. ఉప ఎన్నికల భయంతోనే కడియంకు జ్వరం వచ్చిందని, కడియం రాజకీయ నిష్క్రమణకు ఉప ఎన్నికలే రెఫరెండమన్నారు. కడియం నిష్క్రమణ రావణాసుర వధలా ఉంటుందని, రాజయ్య వ్యాఖ్యల్లో తప్పేమీ లేదన్నారు. కడియంకు నీతి, నిజాయితీ ఉంటే రాజీనామా చేయాలని సవాల్ విసిరారు. రాజీనామా చేసే వరకు కడియంను వదిలి పెట్టే ప్రసక్తే లేదని నన్నపునేని నరేందర్ హెచ్చరించారు.

## పేదల పక్షాన నిలబడుతా పేదల కోసం తన జీవితాన్ని అంకితం చేస్తా..

- బీసీలకు రాజ్యాధికారంలో వాటా సాధించడమే నా లక్ష్యం
- జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య

**హైదరాబాద్** ;బీసీలకు రాజ్యాధికారంలో వాటా సాధించడమే తన జీవిత లక్ష్యం అని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య స్పష్టం చేశారు. ఆర్. కృష్ణయ్య జన్మదినం పురస్కరించుకొని గుడిసెవాసుల సంఘం ఆద్వర్యం లో బిసి భవన్ లో ఆర్. కృష్ణయ్య ను కలిసి పూల మాల శాలువాతో తో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా మీ అందరిని చూస్తుంటే తనకెంతో ఆనందంగా ఉందని అన్నారు. బీసీల్లో చైతన్యం పెరిగిందని, పేదల పక్షాన నిలబడుతానని, పేదల కోసం తన జీవితాన్ని అంకితం చేస్తానన్నారు. కూలి నాలి చేసుకొని జీవించే పేదలకు నిలువ నీడలేదని అలాంటి వారికి ప్రభుత్వం ఇల్లు కట్టిచాలని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రం లో గుడిసెవాసుల సంఘం అద్యక్షులు బాకి రవి,ఉపాధ్యక్షులు ములుగు నవీన్,ప్రదాన కార్యదర్శి రమేష్,కార్యదర్శి బాకి సోమయ్య,కోశాధికారి ఉపేందర్,సోమారపు వెంకన్న ,ఆయ్యన్న,కొంగరి విష్ణు, వెంపటి ముత్తయ్య,చిరంజీవి, బి.ఎన్.విజయ లక్ష్మి,పుష్పలత,సోమారం ఐలమ్మ ,రేణుక,ములుగు నీలమ్మ,కుమ్మరి పవన్ కుమార్,ఆర్. కృష్ణ,నాగరాజు, బొళ్ళు అనిల్, పల్లె యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆళ్లగడ్డ అమ్మవారిశాలలో 22 నుండి ఘనంగా దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు...

**ఆళ్లగడ్డ,** నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ పట్టణంలోని అమ్మవారి శాలలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు ఈ ఏడాది అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు దేవిశెట్టి హరీష్ బాబు తెలిపారు. స్థానిక అమ్మవారి శాలలో సోమవారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ .. ఈనెల 22 నుండి అక్టోబర్ మూడో తేదీ వరకు శరన్నవరాత్రి ఉత్సవాలు జరుపుతున్నట్లు తెలిపారు. ఈ ఏడాది విశేషంగా 11 రోజులపాటు అమ్మవారి ఉత్సవాలు రావడం జరిగిందన్నారు.

నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అమ్మవారిశాలను రంగురంగుల విద్యుత్ దీపాలతో, కటౌట్లతో అలంకరించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘ నాయకులు, కమిటీ సభ్యులు దసరా పండుగ ఆహ్వాన పత్రికలను విడుదల చేశారు. శరన్నవరాత్రి ఉత్సవాల వివరాలను మీడియాకు వెల్లడించారు.ఈనెల 22న ఆశ్వీజ శుద్ధ పాడ్యమి సోమవారం శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి అలంకారం, 23న శ్రీ అన్నపూర్ణా దేవి అలంకారం, 24న శ్రీ గాయత్రీ దేవి అలంకారం, 25న శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి అలంకారం, 26న్న తోట ఉత్సవం, శ్రీ లలితా పరమేశ్వరి అమ్మవారి అలంకారం, 27న శ్రీ మహాలక్ష్మి దేవి అలంకారం, 28న శ్రీ శారదా దేవి అలంకారం, 29న మూలా నక్షత్రం శ్రీ సరస్వతీ దేవి అమ్మవారి అలంకారం, 30న శ్రీ దుర్గాష్టమి పర్వదినం సందర్భంగా శ్రీ మహిషాసుర మర్దిని దేవి అలంకారం, అక్టోబర్ 1న శ్రీ దుర్గాదేవి అలంకారం, 2న దసరా సందర్భంగా శ్రీ విజయలక్ష్మి దేవి అలంకారం, 3న పాన్పు సేవ అలంకారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తమిళనాడు చెందిన అలంకార నిపుణులు కే సౌందర్య రాజన్ ఆధ్వర్యంలో అమ్మవారికి నిత్య అలంకరణ ఉంటుందని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు దేవి శెట్టి హరీష్ బాబు తెలిపారు. గ్రామోత్సవ రోజున విశేష బాణసంచాతో పాటు, ప్రతినిత్యం సాంస్కృతిక కార్యక్రమాలు, చండీ హోమ కార్యక్రమం లోక కళ్యాణార్థం ప్రత్యేకంగా ఏర్పాటు చేసినట్లు హరీష్ బాబు తెలిపారు.ఆర్యవైశ్య సంఘం, దసరా పండుగ కమిటీ, అవోపా, శ్రీ వాసవి మహిళా సంఘం, శ్రీ వాసవి యువజన సంఘం, శ్రీ వాసవి సేవాదళ్ సభ్యుల సహాయ సహకారాలతో ఈ ఏడాది ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దసరా ఉత్సవాల ముగింపు సందర్భంగా ఆలయావరణలో చక్రస్నానం నిర్వహిస్తున్నట్లు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు హరీష్ బాబు వివరించారు. చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారి ఉత్సవాలను తిలకించి శ్రీ వాసవాంబ అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఆర్యవైశ్య సంఘ నాయకులు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం కార్యనిర్వాహక అధ్యక్షులు బైసాని రవి ప్రకాష్, టంగుటూరి ప్రసాదరావు, ఉపాధ్యక్షులు పేరూరు విజయ్ కుమార్, నిచ్చెన మెట్ల రామయ్య, గుండా నాగ ప్రదీప్, అలవాల శివ చరణ్, ప్రధాన కార్యదర్శి సూరే గోవిందరాజులు, సహాయ కార్యదర్శి చాటకొండ పోలయ్య, లగిసటి సుబ్రహ్మణ్యం, గంగిశెట్టి వెంకటేశ్వర్లు, కోశాధికారి రేపాకుల శ్రీనివాసులు, పువ్వాడి సురేంద్ర కుమార్, జూటూరు మోహన్ రావు, ఉప కోశాధికారి గాదంశెట్టి గణేష్, దొంతు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి ఉత్పత్తుల స్టాల్ ఏర్పాట్లు...



**ఆళ్లగడ్డ** ఆళ్లగడ్డ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయ ఆవరణంలో సోమవారం జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా ఆదేశాల మేరకు ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన కూరగాయలు ఆకుకూరల స్టాల్ ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయ రైతు పుల్లయ్య మాట్లాడుతూ .. చాగలమర్రి మండలం ముత్యాలపాడు గ్రామంలో కేవలం 20 సెంట్లు స్థలంలో పెరటి తోటను సాగు చేసి, ఆవు పేడ, జీవామృతం వేసి సాగు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కూరగాయలను వినియోగించడం ద్వారా చక్కని ఆరోగ్యం కలుగుతుందన్నారు.

## సచివాలయ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి

**తుగ్గలి:** రాష్ట్రంలో విధులు నిర్వహిస్తున్న సచివాలయ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సోమవారం రోజున సచివాలయ ఉద్యోగులు తహసిల్దార్,ఎంపీడీవోలకు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ,వార్డు సచివాలయంలో పనిచేస్తున్నటువంటి సచివాలయ ఉద్యోగులు ప్రతి సారి ఇంటింటికి వెళ్లి సర్వే చేయడం వలన ప్రభుత్వ ఉద్యోగుల ఆత్మగౌరవం నీరుగార్చే విధంగా ఉందని, సంవత్సరములో ఒకటి లేదా రెండుసార్లు సమగ్ర సర్వే లు నిర్వహిస్తే మేము చేయడానికి సిద్ధంగా ఉన్నామని వారు తెలియజేశారు.కానీ ప్రతి రోజూ ప్రతిసారి ఇళ్ల చుట్టూ తిరుగుతూ ఉంటే ప్రజలు విసుగు చెందుతున్నారని, ఉద్యోగులు కూడా అసౌకర్యానికి గురి అవుతున్నారని వారు మండల స్థాయి అధికారులకు తెలియజేశారు. సచివాలయ ఉద్యోగులకు రావాల్సిన రెండు నోషనల్ ఇంక్రిమెంట్స్ వెంటనే మంజూరు చేసి,ఆరు సంవత్సరాలు పూర్తి చేసుకున్న ప్రతి ఉద్యోగికి ఆటోమేటిక్ అడ్వాన్స్మెంట్ స్కీం కింద స్పెషల్ ఇంక్రిమెంట్ మంజూరు చేయాలని,ప్రమోషన్ ఛానల్ లేని డిపార్ట్మెంట్స్ అయిన వెల్ఫేర్ అసిస్టెంట్స్, ఇంజనీరింగ్ అసిస్టెంట్స్,మహిళా పోలీస్ లకు ప్రమోషన్ ఛానల్ కల్పించడంతో పాటు ప్రమోషన్స్ కల్పించాలని వారు తెలియజేశారు.ప్రతి డిపార్ట్మెంట్ కి సరైన జాబ్ చార్ట్ ఉండేలా చూడాలని, సచివాలయంలో పనిచేస్తున్న ఉద్యోగులు అందరూ కూడా మంచి ఉద్యోగ అర్హత కలిగి ఉన్నారని,మానవ వనరులని సరైన మార్గంలో ఉపయోగించుకుంటే రాష్ట్ర అభివృద్ధిలో భాగం అవుతారని,ఉద్యోగులు ఆత్మగౌరవంతో పనిచేసుకునే విధంగా పని పరిస్థితులు కల్పించాలని లేని పక్షంలో సమ్మెకు సిద్ధం అవుతామని రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు సోమవారం రోజున తుగ్గలి మండల తహసిల్దార్ రవి కు,డిప్యూటీ ఎంపీడీవో శ్రీహరి కు ముందస్తు సమాచారం సమ్మె నోటీస్ అందజేశారు.ఏ డిపార్ట్మెంట్ వాళ్ళు అసంతృప్తి వచ్చినప్పుడు నిరసన తెలపగానే వెంటనే స్పందించి ప్రభుత్వ చర్చలు జరుపుతున్నారు కానీ సచివాలయం ఉద్యోగులు తమ సమస్యల మీద నిరసనలు తెలుపుతున్నప్పటికి ఇంతవరకు స్పందించడం లేదని,ఇకనైనా ప్రభుత్వం వెంటనే స్పందించి మా సమస్యలకు పరిష్కారం చూపాలని సచివాలయ ఉద్యోగులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తుగ్గలి మండల పరిధిలోని గల సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేడే రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో
# మాదిగల ఆత్మీయ సమ్మేళనం

**- ఐక్యతతో మాదిగల ఆత్మీయ సభను జయప్రదం చేయాలి**
**- జిల్లా కోర్ కమిటీ సభ్యులు : జింక శ్రీధర్**



వేములవాడ ( ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని కే కన్వెన్షన్ హాల్ లో నేడు మంగళవారం "మాదిగ సంక్షేమ సంఘం" ఆధ్వర్యంలో సెప్టెంబర్ 16వ తేదీన మాదిగ సామాజిక వర్గానికి చెందిన తెలంగాణ రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్, శాసనసభ్యులకు ఆత్మీయ సమ్మేళనం, సన్మాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు మాదిగల సంక్షేమ సంఘం జిల్లా కోర్ కమిటీ సభ్యులు జింక శ్రీధర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రజలందరినీ ఆహ్వానిస్తూ,వేములవాడ పట్టణ మండల పరిషత్ ఆవరణంలో గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కోర్ కమిటీ సభ్యులు జింక శ్రీధర్ మాట్లాడుతూ, "మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి ర్యాలీ నిర్వహించి, అనంతరం కే కన్వెన్షన్ హాల్ లో ఆత్మీయ సన్మాన కార్యక్రమం జరగనుంది. ఈ సభ విజయవంతం చేయడం ప్రతి మాదిగ రక్త బాంధవుడి బాధ్యత" అని పిలుపునిచ్చారు. అనంతరం అంబేద్కర్ సంఘం జిల్లాధ్యక్షులు కత్తెరపాక దేవదాసు మాట్లాడుతూ, మాదిగల ఐక్యతను,సాంఘిక ఆత్మగౌరవాన్ని ప్రదర్శించే వేదికగా ఈ సమ్మేళనం నిలవనుందని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో మాదిగ వర్గం అభివృద్ధి కోసం సంఘం మరిన్ని కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షుడు కత్తెర దేవదాస్,ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కమిటీ జిల్లా సభ్యులు, బోయినిపల్లి సెస్ డైరెక్టర్ కొట్టెపల్లి సుధాకర్, కోర్ కమిటీ సభ్యులు బొడ్డు నారాయణ, గుడిసె మనోజ్ కుమార్, మల్లారం హరీష్,లక్కే దినాకర్,నేదూరి రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థి రాష్ట్రస్థాయికి ఎంపిక

వేములవాడ (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా స్థాయి సైన్స్ సెమినార్ లో వేములవాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన జె.వికాస్ రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజారత్నం తెలిపారు.జిల్లా స్థాయి సైన్స్ సెమినార్ పోటీలను సోమవారం సిరిసిల్ల జెడ్పిహెచ్ఎస్ వెంకంపేటలో నిర్వహించారు.'క్వాంటం ఏజ్ బిగిన్స్ పొటెన్షియల్ అండ్ చాలెంజెస్' అనే అంశంపై ప్రభుత్వ పాఠశాల విద్యార్థి వికాస్ వివరణతో పాటుగా, క్వశ్చన్-ఆన్సర్ సెషన్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచాడు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన వికాస్ ను ఉపాధ్యాయ బృందం అభినందించారు.



## పనికి వెళ్లి వచ్చేలోపలే
# రెండు కుటుంబాల ఇల్లు అగ్నికి ఆహుతి



ధర్పల్లి(ప్రశ్నన్యూస్ )నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలో ఎన్టీఆర్ గోసాంగి కాలనీలో షార్ట్ సర్క్యూట్ కారణంగా సల్ల సతీష్, తూర్పాటి సాయమ్మ అనువారి రెండు గుడిసెలు దగ్ధమయ్యాయి. ఈ ప్రమాదం వలన వారికి భారీ ఆస్తి నష్టం చోటుచేసుకుంది.దినికి భారతీయ జనతా పార్టీ ధర్పల్లి మండల నాయకులు వారి బాధను చూసి వారికి మనోధైర్యాన్ని నింపి మేమున్నామని, అధైర్య పడవద్దు అని చెప్పడం జరిగింది.బియ్యం, పప్పులు బిజెపి మండల అధ్యక్షులు జీర్ర మహిపాల్, మాజీ సర్పంచ్ కర్క గంగారెడ్డి, జనరల్ సెక్రెటరీ సరిచంద్, ఎస్టీ మోర్చా అధ్యక్షులు అమృ నాయక్, యూత్ అధ్యక్షులు రాజశేఖర్,బూత్ అధ్యక్షులు పాలెం గణేష్, సుంచ బాలు, నాయకులు అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్ది గంగాదాస్, కర్రోల శ్రీకాంత్, రాజు, డొక్కా అశోక్, ఇప్ప సురేష్, నల్ల పెంటన్న, చంద్రమౌళి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అనాధ శవానికి అంతిక్రియలు



ఇందల్వాయి(ప్రశ్న న్యూస్) నిజామాబాద్ జిల్లా ఇందల్వాయి మండల కేంద్రంలో తల్ల ఢిల్లీ చలించిన అనాధ వృద్ధుడి అంతక్రియలు నిర్వహించిన హిందూర్ జిల్లా యువత స్వచ్ఛంద సేవ సంస్థ ఇందల్వాయి ఎస్ హెచ్ ఓ. జి సందీప్. ఓ అనాధ వృద్ధుడి శవం కుళ్ళిపోయి ఉన్నా నా అనే వాళ్ళు లేక అంతిక్రియలు చేయలేక ఎవరు ముందుకు రాక అనాధ శవానికి అంతిక్రియలు నిర్వహించారు. అంతక్రియలో భాగంగా మానవత్వం నీవెక్కడ ఈ ప్రశ్నకు సమాధానం వెతుకు వెతుక్కునే పరిస్థితి ఉంది. అయిన వాళ్లు వద్దనుకున్నారో ఏమో వదిలేసి వెళ్ళిపోయారు. అంతిక్రియలు నోచుకోక ఎన్నో రోజులుగా ఆ శవం అలా ఉండిపోయింది పురుగులు చీమలు పట్టి కుళ్లిపోయింది. పాపం. ఆ వృద్ధుడి ప్రాణం వదిలే ఆ క్షణం ఆ వృద్ధుడు ఎంతటి నరక యాతన పడ్డాడో ఏమో పాపం చనిపోయాక కూడా ఎవరు చూడక అయినవారు ఎవరు దగ్గర లేక ప్రాణం వదిలేశాడు. పాపం ఎవరూ లేక ఎవరు ఆ వృద్ధుడి శవం దగ్గరకు రాకపోవడంతో, విషయం తెలుసుకున్న ఇందల్వాయి ఎస్సై అనాధ శవానికి అంత్యక్రియలు నిర్వహించాలనే మానవత్వంతో వచ్చిన ఆలోచనతో ఇందూరు యువత స్వచంద సేవా సంస్థను కోరగా సాంప్రదాయ పద్ధతిలో అంత్యక్రియలను నిర్వహించినట్లు ఇందూరు యువత ఎస్సై జి సందీప్ తెలిపిన వివరాల ప్రకారం ఆ స్వచ్ఛంద సేవ సంస్థ అధ్యక్షులు ముద్దుకూరి సాయిబాబా తెలిపారు.ఈ కార్యక్రమంలో కోశాధికారి జయదేవ్, వ్యాస్ నరేష్ రెడ్డి, ఇందల్వాయి పోలీస్ సిబ్బంది కానిస్టేబుల్ ఉమేష్, తదితరులు ఈ వృద్ధ అనాధ శవానికి అంత్యక్రియల నిర్వహించారు.

# స్వాతంత్ర సమరయోధురాలు బుర్ర పాపమ్మ భూమి కబ్జా

**- బీఆర్ఎస్ పాలనలోనే భూమి కబ్జా - కుటుంబ సభ్యుల ఆవేదన**
**- "బుర్ర పాపమ్మ చారిటబుల్ ట్రస్ట్" పేరుతో సామాజిక సేవా కార్యక్రమాల ప్రణాళికలు**
**- కాంగ్రెస్ ప్రచార కమిటీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు : బుర్ర రవితేజ గౌడ్**
**- ప్రజావాణిలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన రవితేజ గౌడ్**



కోనరావుపేట (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, కోనరావుపేట మండలం, కొలనూరు గ్రామానికి చెందిన స్వాతంత్ర సమరయోధురాలు, బీడీ కార్మిక ఉద్యమ పోరాట యోధురాలు బుర్ర పాపమ్మ గౌడ్‌కు ప్రభుత్వం ఇచ్చిన 2 గుంటల భూమి అక్రమంగా ఆక్రమణకు గురైందని ఆమె మనవడు, కాంగ్రెస్ ప్రచార కమిటీ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుర్ర రవితేజ గౌడ్ ఆరోపించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిరిసిల్ల గీతానగర్ ప్రభుత్వ పాఠశాల తూర్పు వైపున ఉన్న ఆ భూమిలో పాపమ్మ నివాసం ఉండి 2010లో మరణించారని, ఆ తరువాత వారసులకు భూమి చెందాల్సి ఉండగా గత బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వంలో కొంతమంది నాయకులు,వారి బినామీలు కబ్జా చేశారని పేర్కొన్నారు.
ఖాళీ పత్రాలపై సంతకాలు కూడా చేయించుకున్నారని ఆరోపించారు.

### భూమి వారసులకు అప్పగించాలి

"నా అమ్మమ్మ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్‌లతో కలిసి పనిచేసిన నాయకురాలు. నాలుగుసార్లు సిరిసిల్ల నియోజకవర్గం స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి సమాజ సేవే లక్ష్యంగా పనిచేశారు.
అలాంటి మహనీయురాలి భూమిని కబ్జా చేయడం విచారకరం. కలెక్టర్ భూమిని వెంటనే మా కుటుంబానికి అప్పగించాలని కోరుతున్నాం" అని రవితేజ గౌడ్ విజ్ఞప్తి చేశారు.
భూమి తిరిగి మాకు లభించిన తర్వాత "బుర్రపాపమ్మ చారిటబుల్ ట్రస్ట్" స్థాపించి సామాజిక సేవా కార్యక్రమాలకు వినియోగిస్తామని తెలిపారు.
కలెక్టర్ కు వినతిపత్రం అందజేసిన వారిలో బుర్ర వివేక్ గౌడ్, పవన్, ప్రణీత్ తదితర కుటుంబ సభ్యులు ఉన్నారు.

## విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో
# ఉపాధ్యాయులు పాత్ర అత్యంత కీలకం

**- బోయినిపల్లి ఎంపీడీఓ : భీమా జయశీల**
**- 18 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం**

బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండల కేంద్రంలోని మండల విద్యా వనరుల కేంద్రంలో సోమవారం ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బోయినిపల్లి ఎంపీడీవో జయశీల ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని, సమాజంలో ఉపాధ్యాయ వృత్తి గౌరవనీయమైందని పేర్కొన్నారు. మున్ముందు విద్యార్థులకు మరింత మెరుగైన విద్యా సేవలు అందించి వారి భవిష్యత్తు బంగారు బాటలో నడిపించాలని ఆకాంక్షించారు. అనంతరం ఎంపీడీవో జయశీల, మండల విద్యాధికారి శ్రవణ్



కుమార్ ఆధ్వర్యంలో బోధనలో విశిష్ట సేవలందించిన 18 మంది ఉపాధ్యాయులకు మేమేంటో, ప్రశంసా పత్రాలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంపీడీఓ జయశీల ను ఉపాధ్యాయులు ఘనంగా



సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు భూమయ్య,శ్రీనివాస్, ఉషారాణి, రిటైర్డ్ మాజీ ఎంఈఓ సి.రామరాజు, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు గసికంటి శ్రీనివాస్, రాములు, ఆనందరావు, జగన్మోహన్, మల్లేశం, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ప్రతిభకు ప్రోత్సాహం
# డాక్టర్ రాజగోపాల్ దంపతుల వినూత్న నిర్ణయం

**- ప్రతిభకు ప్రోత్సాహం - కాశాలలో నూతన సంప్రదాయం ఆరంభం**
**- "భాగ్యనగర్ ప్రభాకర్ స్మారక ప్రతిభ అవార్డు"కు శ్రీకారం**
**- ఉత్తమ పురస్కార అవార్డు గ్రహీత డాక్టర్ రాజగోపాల్ కు ఘన సన్మానం**
**- డాక్టర్ రాజగోపాల్ దంపతుల ఉదారత హర్షణీయం**
**-అగ్రహారం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ : ప్రభాకర చారి**
**వేములవాడ పాలిటెక్నిక్‌లో గురుపూజోత్సవం - డాక్టర్ రాజగోపాల్ సన్మానం**

వేములవాడ (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ అర్బన్ మండలం,అగ్రహారంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో సోమవారం గురుపూజోత్సవం సందర్భంగా ఈనెల 5 న హైదరాబాద్ లో ఉత్తమ ప్రిన్సిపాల్ గా రాష్ట్ర స్థాయి పురస్కారం అందుకున్న విశ్రాంత ప్రిన్సిపాల్ డాక్టర్ బి. రాజగోపాల్ దంపతులను కళాశాల ప్రిన్సిపాల్ ప్రభాకర చారి నేతృత్వంలో శాఖాధిపతులు,సిబ్బంది, విద్యార్థులు సోమవారం శాలువాలతో,మెమోంటో ఇచ్చి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ బి. రాజగోపాల్ మాట్లాడుతూ తన తండ్రి,రిటైర్డ్ ఎంఈఓ (పెద్దపల్లి) దివంగత భాగ్యనగర్ ప్రభాకర్





జ్ఞాపకార్థం కళాశాలలో విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించే దిశగా "భాగ్యనగర్ ప్రభాకర్ స్మారక ప్రతిభ అవార్డు"ను ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. ఇందుకోసం రూ. 1,52,025/- చెక్కును ప్రిన్సిపాల్ పి. ప్రభాకరాచారి కి అందజేశారు. ఈ మొత్తాన్ని ఫిక్స్డ్ డిపాజిట్ చేసి,ప్రతి సంవత్సరం దాని వడ్డీతో కనీసం రూ. 10,000 విలువైన అవార్డును కళాశాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థికి స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ ప్రభాకర చారి మాట్లాడుతూ డాక్టర్ రాజగోపాల్ దంపతుల వినూత్న నిర్ణయం హర్షణీయమని, విద్యార్థులు తమ ప్రతిభను చాటడంలో పోటీపడి,మెరుగైన మేధస్సును సంపాదించడానికి "భాగ్యనగర ప్రభాకర్ స్మారక ప్రతిభ అవార్డు" దోహదపడుతుందని కొనియాడారు.

## వేములవాడ రాజన్న భక్తుల రక్షణ భద్రతపై
# సమీక్షా సమావేశం

**- భక్తుల సౌకర్యం కోసం ట్రాఫిక్ నియంత్రణ చర్యలు**
**- జిల్లా ఎస్పీ : మహేష్ బి. గితే**



వేములవాడ (ప్రశ్న న్యూస్)వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారి ఆలయానికి వచ్చే భక్తుల రక్షణ,భద్రత కోసం పోలీసులు పటిష్ట చర్యలు చేపట్టనున్నారని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తెలిపారు. ఆలయ ప్రాంగణంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా దర్శనాలు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు. సోమవారం ఆలయ ఈఓ ఎల్. రమాదేవి, వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి,జిల్లా అదనపు ఎస్పీ చంద్రయ్య, ఆలయ ఉద్యోగులు, పోలీసు సిబ్బందితో కలిసి ఎస్పీ భద్రతా ఏర్పాట్లపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ఆలయ ప్రాంగణం, గోపుర ద్వారాలు, క్యూలైన్‌లు, పార్కింగ్ ప్రదేశాలు,ప్రధాన వీధులలో సీసీ కెమెరాలను విస్తృతంగా అమర్చాలని సూచించారు. భక్తులు క్యూలైన్‌లలో ఇబ్బందులు పడకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేసి, నిత్యం పర్యవేక్షణ కొనసాగించాలని ఆదేశించారు. అలాగే, భక్తుల రాకపోకల వల్ల ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, ప్రధాన రహదారుల్లో డైవర్షన్ ప్లాన్ సిద్ధం చేసి అమలు చేయాలని సూచించారు. పార్కింగ్ ప్రదేశాల్లో ప్రత్యేక సిబ్బందిని నియమించి, వాహనాలను క్రమబద్ధంగా నిలిపేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. "వేములవాడ ఆలయానికి వచ్చే భక్తుల భద్రత పోలీస్ శాఖకు అత్యంత ప్రాధాన్యత. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకుంటాం" అని తెలిపారు.



# కొంప ముంచుతున్న పానీపూరి బండ్లు

- వైరల్ జ్వరాలకు కారణం స్ట్రీట్ ఫుడ్ కేంద్రాలు
- ప్రజారోగ్యాన్ని గాలికి వదిలి నిర్లక్ష్యంగా వ్యాపారాల నిర్వాహణ
- టైఫాయిడ్, జాండిస్ కు మూలం పానీపూరి
- అపరిశుభ్ర నీరు, ప్రమాధకర రసాయణాలతో పానీపూరీ తయారీ.
- క్షేత్ర స్థాయిలో కరువైన ఫుడ్ సేఫ్టీ అధికారుల పర్యవేక్షణ
- అకస్మిక తనిఖీలతో అపరిశుభ్ర ఆహారం పదార్థాలను అరికట్టాలి





**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు విజృంభిస్తుండంతో రాష్ట్రం పడకేయగా, మరోవైపు స్ట్రీట్ ఫుడ్ పట్ల ప్రజల్లో పెరుగుచున్న ఆధరణ అనారోగ్య సమస్యలకు దారితీస్తుంది. ముఖ్యంగా పానీపూరి పట్ల ప్రజల్లో పెరిగుచున్న మక్కువతో ప్రాణాంతక వ్యాధుల విజృంబణ తీవ్రమవుతుంది. ఇక పానీపూరి వ్యాపారులు సరైన నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా పానీపూరిని విక్రయిస్తుండడంతో అనేక వ్యాధులకు కారణమవుతోంది. దీంతో డయేరియా, టైఫాయిడ్, జాండిస్ వంటి వ్యాధులు విజృంబణ పెరిగిపోతుంది. గతంలో పానీపూరీ నమూనాలను సేకరించిన ఫుడ్ సేఫ్టి అధికారులు, ఆహార భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా లేవని వెల్లడింస్తు, దీంట్లో బ్రిలియంట్ బ్లూ, టార్ట్రాజైన్ వంటి రసాయనాలు ఉన్నయని, వీటిలో క్యాన్సర్ కలిగించే పదార్థాలు నిక్షిప్తమై ఉన్నట్లు నిర్ధారణ చేయడంతో ఆందోళనలు నెలకొన్నాయి. ఇదిలాఉండగా రోడ్లపై ప్రధాన కూడల్ల వద్ద పుట్టగొడుగుల్లా పానీపూరీ బండ్లు పుట్టుకొస్తుండగా, నిర్వహకుల నిర్లక్ష్యం మూలంగా ప్రాణాంతక వ్యాధులు విజృంభించి ప్రజలు అనారోగ్య సమస్యలతో ఆస్పత్రుల చుట్టు తిరుగుచున్నారు. అపరిశుభ్రమైన పాత్రలు, కలుషితనీరు, హానికరమైన పదార్థాలు వంటి వాటివల్ల ఎక్కువ వ్యాధులు సంక్రమిస్తాయి. పానీపూరీని ఆధిక మోతాదులో తీసుకుంటే అధిక క్యాలరీలు వస్తాయి. కాని పుదీనా నీరు, పానీపూరీతో వడ్డించే తీపి చట్నీ హానికరమైన ప్రభావాలను కలిగిస్తాయి.

పానీపూరీ మిశ్రమంలో గుజ్జు చేసిన బంగాళాదుంప మిశ్రమం, పుదీనా నీటిలో ఉప్పు, ఇతర పదార్థాలు ఉంటాయి, దీంతో అధిక సోడియం శరీరంలో చేరడానికి దోహదం చేయగా అధిక రక్తపోటు, హృదయ సంబంధ సమస్యలకు దారితీస్తుంది. పానీపూరీలలో రుచి కోసం ఉపయోగించే సుగంధ ద్రవ్యాలతో అజీర్ణం, గుండెల్లో మంటకు దారితీస్తాయి. పానీపూరీల్లో ఉపయోగించే కారాన్ని అధిక మోతాదులో తీసుకుంటే జీర్ణక్రియకు అంతరాయం కలుగుతుందని వైద్యనిపుణులు హెచ్చరిస్తున్నారు. అలాగే పూరీ డీప్ ఫ్రైడ్ ఫుడ్, ఇది కొవ్వు నిండిన స్ట్రీట్ ఫుడ్. ఇది బరువు పెరగడానికి, అధిక కొలెస్ట్రాల్ స్థాయికి కూడా దారితీస్తుండడం గమనార్హం.

## కొంప ముంచుతున్న స్ట్రీట్ ఫుడ్..

ప్రస్తుత బిజీ బిజీ లైఫ్ లో ప్రశాతంగా ఇంట్లో వంట చేసుకుని తినే భాగ్యం కరువైపోయింది. ప్రస్తుత జీవనశైలి, ఉద్యోగాల హడావుడి దృష్ట్యా సమయం లేక చాలామంది బయటి ఫుడ్ వైపు మొగ్గు చూపుతున్నారు. ఈ క్రమంలో మహానగరంలోని ఫాస్ట్‌ఫుడ్స్, హెూటల్స్, రెస్టారెంట్లు, చిరు బండ్ల వద్ద ఏ సమయంలో చూసినా రద్దీగానే ఉంటు కల్తీ ఆహారాలకు అడ్డాగా మారుతోంది. ప్రజల ఆరోగ్యాన్ని గాలికి వదిలి లాభార్జనే ధ్యేయంగా దందాలు నిర్వహిస్తున్నారు.

ప్రస్తుతం హైదరాబాద్ తో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రధాన పట్టణాల్లో ఎక్కడ చూసినా ఫుడ్ ట్రక్‌లు, తోపుడుబండ్లు, హెూటల్స్, రెస్టారెంట్లు ఇమ్మడి ముమ్మడిగా పెరిగిపోతున్నాయి. వాటిలో తినే ఆహారం రంగురంగులతో నోరూరిస్తున్న కారణంగా ప్రజలు వాటిని ఇష్టంగా తింటు అనారోగ్య సమస్యలకు గురవుచున్నారు.

## వైరల్ జ్వరాలకు మూలం..

పానీపూరి పేరు చెప్పంగానే ముందుగా మనకు గుర్తొచ్చేది టైఫాయిడ్. చాలా మంది వర్షాకాలంలో ఈ వ్యాధి బారిన పడటానికి పానీపూరీ బండ్లు తమ వంతు కృషి చేస్తుంటాయి. టైఫాయిడ్ ప్రారంభమైనప్పుడు అధిక జ్వరం, కడుపు నొప్పి, తలనొప్పి, విరోచనాలు లేదా మలబద్ధకం వంటి లక్షణాలు కనిపిస్తాయి. వీటికి వెంటనే సరైన చికిత్స చేయించుకోని యడల లక్షణాలు మరింత అధికమై అలసట,చర్మం రంగు మారుతుంది. రక్తంతో కూడిన వాంతులు వంటివి లక్షణాలు తలెత్తుతాయి

## తిన్న వెంటనే విరేచనాలు..

పానీపూరీ తినడం వల్ల వచ్చే ఆరోగ్య సమస్యల్లో డయేరియా రెండో స్థానంలో ఉంటుంది. చాలా మంది పానీ పూరి తిన్న వెంటనే విరేచనాలతో భాధపడుతుంటారు. అలాగే పేగులోని సున్నితమైన పైపొరను దెబ్బతీసి అల్సర్లుగా మారే ప్రమాదం కూడా పొంచిఉంది. కొందరిలో టీబీ వంటి వ్యాధులకు ఇది కారణమవుతుందని వైద్యనిపుణులు హెచ్చరిస్తున్నారు.

## ప్రాణాంతకంగా మారుతున్న పానీ పూరీ..

ఎక్కువ మొత్తంలో వీటిని తీసుకున్నపుడు విరేచనాలతో డీహైడ్రేషన్ వల్ల అస్పత్రి పాలవ్వాల్సిందే. పానీపూరీ కోసం ఉపయోగించే నీరు కలుషితమవడమే కాక వీధుల్లోలని ధుమ్ము ధూళితో బ్యాక్టీరియా చేరడంతో ప్రాణాంతకంగా మారుతుంది. ప్రజారోగ్యంపై దృష్టి సారించి వెంటనే ఫుడ్ సేఫ్టి అధికారులు స్ట్రీట్ ఫుడ్ సెంటర్లపై దాడులు జరిపి అనారోగ్య సమస్యల నుండి ప్రజల ప్రాణాలను కాపాడాల్సిందిగా ప్రజలు కోరుచున్నారు.

# ఫీ రీయింబర్స్ మెంట్‌లో కాంగ్రెసోళ్లకు 20 శాతం కమిషన్లు

ఆడబిడ్డల చదువులను కాంగ్రెస్ కమిషన్ల సర్కారు కాలరాస్తోంది :



**హైదరాబాద్** ఆడబిడ్డల చదువులను కాంగ్రెస్ కమిషన్ల సర్కారు కాలరాస్తోందని ఎంఎల్ సి కవిత మండిపడ్డారు. ఉద్దేశపూర్వకంగా ఫీ రీయింబర్స్ మెంట్ బకాయిలను తెలంగాణ ప్రభుత్వం ఎగవేస్తుందని దుయ్యబట్టారు. సోమవారం ఆమె తన ట్విట్టర్ లో ట్వీట్ చేశారు. 20 శాతం కమిషన్లు ఇస్తేనే రీయింబర్స్ మెంట్ బకాయిలు ఇస్తామని ప్రభుత్వంలోని కొందరు డిమాండ్ చేస్తున్నారని? దీంతో కాలేజీల యాజమాన్యాలు ఆవేదన చెందుతున్నాయని ఆరోపణలు చేశారు. కమిషన్ల కోసమే బకాయిలు ఏళ్లకేళ్లుగా పెండింగ్ లో పెట్టారని, ఇప్పటికే కాలేజీలు నడపలేక యాజమాన్యాలు ఆర్థికంగా చితికిపోయాయని వివరించారు. కాలేజీలు మూతపడితే చదువుకు ఆడబిడ్డలు దూరం కానున్నారని ఆవేదని వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నాయకులు ఇందిరమ్మ రాజ్యం తెస్తామని గప్పాలు కొట్టి ఆడబిడ్డలను చదువులకు దూరం చేస్తున్నారని ధ్వజమెత్తారు.

# భారత్ దారికొస్తోంది... మరోసారి నోరు పారేసుకున్న నవారో

**అమెరికా (ప్రశ్న న్యూస్)** భారత్–అమెరికా మధ్య కీలక వాణిజ్య చర్చలు జరగడానికి ఒక రోజు ముందు, వైట్‌హౌస్ ఉన్నతాధికారి నుంచి తీవ్రమైన వ్యాఖ్యలు వెలువడ్డాయి. ఎట్టకేలకు భారత్ దారికొస్తోందని అని ట్రంప్ వాణిజ్య సలహాదారు పీటర్ నవారో నోరుపారేసుకున్నారు. భారత్‌ను 'టారిఫ్‌ల మహారాజు' అని అభివర్ణించిన నవారో, వాణిజ్య చర్చల విషయంలో భారత్ తన వైఖరి మార్చుకోకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవలసి వస్తుందని హెచ్చరించారు. నవారో ఇటీవల భారత్ పై తరచుగా దురుసు వ్యాఖ్యలు చేస్తున్నారు. 'రియల్ అమెరికాస్ వాయిస్' అనే షోలో మాట్లాడిన నవారో, "ప్రపంచంలోని ప్రధాన దేశాల్లో అమెరికాపై అత్యధిక సుంకాలు విధిస్తున్నది భారతే. ఈ విషయాన్ని మేం కచ్చితంగా పరిష్కరించుకోవాలి" అని అన్నారు. అంతేకాకుండా, రష్యా–ఉక్రెయిన్ యుద్ధం తర్వాత భారత్ చౌకగా రష్యా చమురు కొనుగోలు చేస్తూ లాభాలు గడిస్తోందని, దీనివల్ల అమెరికా పన్ను చెల్లింపుదారులు యుద్ధం కోసం మరింత డబ్బు పంపాల్సి వస్తోందని ఆయన ఆరోపించారు.మంగళవారం నాడు ఢిల్లీలో భారత్, అమెరికా మధ్య వాణిజ్య చర్చలు జరగనున్నాయి. ఈ చర్చలను వేగవంతం చేసేందుకు ఇరు పక్షాలు అంగీకరించాయని భారత వాణిజ్య మంత్రిత్వ శాఖ ప్రత్యేక కార్యదర్శి, ముఖ్య సంధానకర్త రాజేష్ అగర్వాల్ ధృవీకరించారు. ఈ చర్చల కోసం దక్షిణాసియాలో అమెరికా వాణిజ్య ప్రతినిధి బ్రెండన్ లించ్ ఒక రోజు పర్యటనపై ఢిల్లీకి రానున్నారు.గత నెలలో రష్యా నుంచి ముడిచమురు దిగుమతులు తగ్గించుకోవడానికి భారత్ నిరాకరించిందన్న కారణంతో, భారత ఎగుమతులపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాలను 50 శాతానికి పెంచిన విషయం తెలిసిందే. దీంతో ఆగస్టులో భారత ఎగుమతులు తొమ్మిది నెలల కనిష్ఠ స్థాయికి పడిపోయాయి. అయితే, ఇటీవలే ప్రధాని మోదీని 'గొప్ప ప్రధాని' అని ట్రంప్ ప్రశంసించడం, దానికి మోదీ సానుకూలంగా స్పందించడం వంటి పరిణామాలు ఇరు దేశాల మధ్య సంబంధాలు మెరుగుపడే అవకాశం ఉందని సూచిస్తున్నాయి. ఈ నేపథ్యంలో జరగబోయే వాణిజ్య చర్చలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.


# ఇంక ఎంత అవినీతి చేస్తారు.?

## మల్కాజిగిరి సర్కిల్ టౌన్ ప్లానింగ్ సెక్షన్ లో అవినీతి లీలలే

- అక్రమ నిర్మాణాలను అరికట్టడంలో ఏసీపి బాల శ్రీనివాస్ నిర్లక్ష్యం
- నోటీసుల జారీ వరకే సార్ విధులా.? చర్యలకు వెనుకడుగు ఎందుకు.?
- చర్యలు తీసుకోవాలంటే పై అధికారుల అనుమతులు కావాలంటూ కొత్త స్టోరీలు
- అక్రమ నిర్మాణాలపై చర్యలు అంటే మండిపడుతున్న ఏసిపి
- అక్రమ నిర్మాణాలను పెంచి ప్రభుత్వానికి నష్టం చేస్తున్న వైనం
- జిహెచ్ఎంసి కమిషనర్ కు స్థానికుల ఫిర్యాదు చర్యలకు జంకుతున్న జోనల్ కమిషనర్
- జోనల్ కమిషనర్ నిర్లక్ష్యంతోనే మల్కాజిగిరి సర్కిల్లో అక్రమ నిర్మాణాలు జోరు
- డీసీ జకియా సుల్తానా బాధ్యతారాహిత్యంతో పెరిగిపోతున్న అవినీతి







**మల్కాజిగిరి (ప్రశ్న న్యూస్)** మల్కాజిగిరి సర్కిల్ ఏసిపి బాల శ్రీనివాస్ బాధ్యతారహిత్యానికి జిహెచ్ఎంసికి రావలసిన ఆదాయం కాస్త ఆయన సిబ్బంది అధికారుల జేబుల్లోకి వెళుతుందని స్థానికులు ఆరోపిస్తున్నారు. అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోకుండా ఇంత బాధ్యతారాహిత్యంగా జిహెచ్ఎంసి చరిత్రలోనే ఇంత నిర్లక్ష్యంగా విధులు నిర్వహించే అధికారి ఉండడు అంటే అతిశయక్తి కాదేమో. స్థానికుల ఫిర్యాదు పక్కన పెట్టి పత్రికల్లో వచ్చిన కథనాలపై కూడా స్పందించని అంత నిర్లక్ష్యం ఉన్న ఏకైక అధికారి అంటే బాల శ్రీనివాస్ అంటూ స్థానికులు ఆరోపించడం విస్మయాన్ని కలిగిస్తుంది. ఇంత బాధ్యతారాహిత్యంగా ప్రభుత్వ అధికారులు ఉంటే ప్రభుత్వానికి నష్టమే తప్ప కనీస లాభం లేదని అక్రమ నిర్మాణాలను కట్టడి చేయకుండా కొత్త కొత్త కథలు చెబుతూ ఉన్నత అధికారుల అనుమతులు కావాలి అంటూ కొత్త కథలు చెప్పడం పై స్థానికులు మండిపడుతున్నారు. అక్రమ నిర్మాణాలకు నోటీసులు ఇవ్వరు చర్యలు తీసుకోరు కేవలం అంతర్గతంగా సెటిల్మెంట్ చేసుకుంటారని కిందిస్థాయి సిబ్బంది అధికారులతో మామూళ్లలో వాటాలు తీసుకొని తన పేరు బయటికి రాకుండా ఏసీబీ



అధికారులకు దొరకకుండా అతి చాకచక్యంగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. మల్కాజిగిరి సర్కిల్ పరిధిలో నిబంధన అతిక్రమించి వెలుస్తున్న అక్రమ నిర్మాణాలు అరికట్టడంలో టౌన్ ప్లానింగ్ ఏసీపీ, సెక్షన్ ఆఫీసర్ విఫలమవుతున్నారు. నామమాత్రంగా నోటీసులు జారీ చేసి చేతులు దులుపుకుంటున్నారు. ఏకంగా అనుమతులు లేని నిర్మాణాలు చేసిన పట్టించుకోవడం లేదంటే ఎంత దండుకున్నారు అర్థం చేసుకోవచ్చని స్థానికులు ఆరోపిస్తున్నారు. పటిష్టమైన చర్యలు తీసుకొని అక్రమ నిర్మాణాలను అరికట్టాల్సిన టౌన్ ప్లానింగ్ విభాగం పూర్తిగా విఫలమవుతుండడానికి స్థానిక టౌన్ ప్లానింగ్ అధికారుల వ్యవహారంపై స్థానికులు మండిపడుతున్నారు. మల్కాజిగిరి సర్కిల్ కార్యాలయంలో టౌన్ ప్లానింగ్ అధికారుల సిబ్బంది తీరు అలంకారప్రాయంగా ఉందని స్థానిక నాయకులు మండిపడుతున్నారు. ఇంటి నిర్మాణం కోసం అనుమతులు తీసుకొని వ్యాపార నిర్వహణ కోసం నిర్మాణాలు చేపట్టడం, పాత భవనాలపై అదనపు అంతస్తులు, పెంట్ హౌస్ లు, అక్రమ షెడ్లు వంటి నిర్మాణాలు మల్కాజ్గిరి సర్కిల్ పరిధిలో అనేకం జరుగుతున్నాయి. టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ బాల శ్రీనివాస్ ఇటువంటి అక్రమ నిర్మాణాలను నియంత్రించడంలో పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. వాటిపై చర్యలు తీసుకోవాలంటే ఉన్నత స్థాయి అధికారుల అనుమతులు కావాలంటూ కావాలని కాలయాపన చేస్తున్నాడు. నిబంధనలను అతిక్రమించి చేపడుతున్న నిర్మాణాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసిన, ఆన్లైన్లో ఫిర్యాదు చేసిన తగిన చర్యలు తీసుకోకుండా పూర్తి అశ్రద్ధగా వ్యవహరిస్తాడని ప్రజలు ఆరోపిస్తున్నారు.

## మామూళ్ల మత్తులో టౌన్ ప్లానింగ్ సెక్షన్..

మల్కాజిగిరి సర్కిల్ కార్యాలయంలో టౌన్ ప్లానింగ్ విభాగం పేరుకు మాత్రమే ఉంది అన్నట్లుగా మారింది పరిస్థితి. ఒక టౌన్ ప్లానింగ్ అధికారి, ఒక టీపీఎస్, ముగ్గురు చైన్మెన్లు, ముగ్గురు నాక్ ఇంజనీర్లు ఉన్నా కూడా విధులు నిర్వహించడంలో అసలు శ్రద్ధ చూపడం లేదు. అక్రమ నిర్మాణాలపై చర్యలు అంటేనే తమకు ఎంతో నష్టం కలుగుతుందని అస్సలు తీసుకోవడం లేదు. అక్రమ షెడ్ల విషయంలో మాత్రం అధికారులకు సిబ్బందికి లక్షలలో లంచాలు అందుతున్నాయి అంటే జిహెచ్ఎంసి విజిలెన్స్ విభాగం నిద్రపోతుందా అని ప్రతిపక్ష నాయకులు మండిపడుతున్నారు. అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదులు వస్తేనో, పత్రికలలో రాస్తే ఏసిపి చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని రిపోర్టర్లు వివరణ కోరగా మీరు రాశారు కదా మేము చర్యలు తీసుకుంటాం అంటూ కాలక్షేపం చేస్తున్నారు మరి పత్రికల్లో వచ్చిన అక్రమ నిర్మాణాలపై ఎన్ని చర్యలు తీసుకున్నారు జిహెచ్ఎంసి కమిషనర్ కర్ణన్ తెలపాలి. ఎందుకంటే రిపోర్టర్లు అడిగిన వాటికి సమాధానం చెప్పలేక ఏసీపీ దాటవేస్తున్నారని స్థానికులు సైతం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు జిహెచ్ఎంసిలో జోనల్ కమిషనర్ సిసిపిలు ఉత్సవ విగ్రహాలుగా విధులు నిర్వహిస్తున్నారని అందుకోసమే సర్కిల్లో డీసీ, ఏసీపీల అవినీతి దందా జోరుగా సాగుతుందని ఆరోపిస్తున్నారు. చైన్ మెన్ లు తమకు కేటాయించిన డివిజన్లో ప్రతిరోజు తిరిగి అక్రమ నిర్మాణాలను గుర్తించి వాటి వివరాలను తమ పై అధికారికి తెలియజేసి వాటిపై తగిన చర్యలు తీసుకొని అరికట్టాలి. కానీ మల్కాజిగిరిలో ఇందుకు విరుద్ధంగా జరుగుతోంది. చైన్ మెన్లు ప్రతిరోజు కార్యాలయానికి వచ్చి ఏమైనా ఫిర్యాదులు వస్తే తప్ప వాటిని తమ సార్ తమకు వెళ్లమని చెబితే తప్ప వెళ్లలేని పరిస్థితిలో విధులు నిర్వహిస్తున్నారంటే స్థానిక టౌన్ ప్లానింగ్ అధికారి బాల శ్రీనివాస్ పనితీరు ఎంత అధ్వానంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. చైన్ మెన్ లు వెళితే తమకు రావలసింది రాదని అధికారులు వాళ్ళని కట్టడి చేస్తున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. అక్రమాలపై రోజురోజుకు ఎన్నో ఫిర్యాదులు వస్తున్న స్థానిక డిసి జఖియా సుల్తానా కూడా చూసి చూడనట్లు వ్యవహరిస్తుండడం పై అనేక విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా జోనల్ కమిషనర్ రవి కిరణ్, జిహెచ్ఎంసి కమిషనర్ కర్ణన్ స్పందించి శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588